# దేవుళ్ళ మీద ఒట్లు వేసి మాట తప్పిన సిఎం రేవంత్ రెడ్డి



మద్దతు ధర రాక రైతులు తమ పంటను దళారులకు అమ్ముకుంటున్న గడ్డుకాలం

ప్రజలు ఏం కోల్పోయారో.. ఏం పొందారో చెప్పేందుకు నేను రెడీ.. రేవంత్ రెడ్డి హరీష్‌రావు ఛాలెంజ్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్

2లో...

వేములవాడ టౌన్, ప్రభాత వార్త: దేవుళ్ళ మీద ఒట్లు వేసి మాట తప్పిన సిఎం రేవంత్ రెడ్డి, ప్రజలు ఎంతో భక్తితో వేములవాడ రాజరాజేశ్వర స్వామిని కొలుస్తారని, రాజన్న మీద ఒట్టు పెట్టి రేవంత్ రెడ్డి మాట తప్పాడని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు.


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 13, నవంబర్ 2024 16 పేజీలు


# నిబంధనలకు ఎక్సైజ్ మత్తు

అడ్డగోలుగా పర్మిట్ రూములు

మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ

కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త:

రాష్ట్రంలో ప్రజలకు కనీస అవసరాలైన తిండి దొరకక పోవచ్చు. గూడు ఉండకపోవచ్చు ఏమో కానీ మద్యం దొరకని ప్రాంతాలు ఉండవేమో అన్న చందంగా పరిస్థితులు నెలకొన్నాయి. ఒకప్పుడు మద్యం కొనాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చేది. కానీ బెల్ట్ షాపులు పుణ్యమాని గల్లి టూ రాష్ట్ర రాజధాని వరకు మద్యం దొరకని ప్రాంతాలు అసలే ఉండవని చెప్పడంలో ఎటువంటి అనుమానం అక్కరలేదు. ప్రతి రోజూ ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని సమకూర్చే శాఖ అబ్కారీ శాఖ.. అటువంటి శాఖలో బాధ్యతగా ప్రవర్తించాల్సిన అధికారులు నిబంధనలకు తిలోదకాలు వదిలేశారు.



2 లో..



2 లో..

# హైడ్రా కూల్చివేతలు షురూ

## ఉలిక్కిపడ్డ భూ అక్రమణదారులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో గడిచిన 15 సంవత్సరాల కాలంలో వందల కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను వైట్ కాలర్ సోకాల్డ్ లీడర్స్‌లతో, బోగస్ సంస్థల పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, వాటిని దస్తావేజులు పుట్టించుకుని, అమ్ముకున్న సంఘటనలు కొకొల్లలు. పట్టణంలో హిందూ, ముస్లింలు, క్రైస్తవ సొదరులు అన్నదమ్ముల్ల కలిసి జీవిస్తున్న అందులో కులాల పేరిట, మతాల పేరిట, మంటపాల పేరిట ప్రభుత్వ రహదారులను ఆక్రమించుకుని, ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టడంతో జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌కు గడిచిన రెండు మాసాలలో అనేక ఫిర్యాదులు అందాయి.

## హాస్టల్స్ మరమ్మత్తుల ప్రతిపాదనలు సమర్పించాలి

### బీసీ, ఎస్సీ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష

2 లో..



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ఉన్న ఎస్సీ, బీసీ సంక్షేమ హస్టల్‌స రెసిడెన్షియల్ గురుకులాలను తనిఖీ చేసి, అవసరమైన మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి జిల్లాలో బీసీ, ఎస్సీ గురుకులాలు, సంక్షేమ హాస్టల్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## పౌరసరఫరాల జిల్లా కార్యాలయంలో

# దీపావళి మామూళ్ల వసూళ్లు

సిరిసిల్ల ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ కార్యాలయంలో సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారు. మంగళవారం రోజు సిరిసిల్ల జిల్లా కార్యాలయంకు గన్ని సంచుల కోసం వచ్చిన రైస్ మిల్లర్ నుండి దీపావళి మామూళ్ళు వసూలు. రా రైస్ మిల్లులు మరియు పారాబైల్డ్ రైస్ మిల్లులు కలిపి జిల్లాలో 110 రైస్ మిల్లులు ఉన్నాయి. జిల్లా అధికారులతో అవసరాల నిమిత్తం జిల్లా కార్యాలయానికి ప్రతినిత్యం వస్తూపోతూ ఉంటారు.



2లో...

# దేవుళ్ళ మీద ఒట్లు వేసి మాట తప్పిన సిఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి...

వేములవాడ రాజన్న దర్శనం అనంతరం మంగళవారం వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహ రావు నివాసంలో మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.... పాలకుడే పాపం చేస్తే ఆ రాష్ట్రానికి అరిష్టం పడుతుందని, ప్రజలకు శాపంగా మారుతుందని తెలిపారు. అందుకే రేవంత్ చేసిన పాపం ప్రజలకు శాపం కావద్దని వేములవాడ రాజన్న కు మొక్కుకున్నానని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం చేయాలని వేడుకున్నాని చెప్పారు. పంద్రాగస్టులోపు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని దేవుళ్ళ మీద ఒట్లు వేసి మాట తప్పారని సిఎం రేవంత్ రెడ్డి పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పంటలకు మద్ధతు ధర రాక, అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హరీష్ రావు తెలిపారు. మద్ధతు ధర రాకపోవడంతో రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా గంగుల కమలాపూర్ ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణలో రైతులకు పండించిన వడ్లకు బోనస్ ఇచ్చామని మహరాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టిండని, యాసంగి పంటకు అయినా రైతుబంధు ఇచ్చేలా చూడాలని దేవున్ని కోరుకున్నానని అన్నారు. దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి మాట తప్పిన రేవంత్ రెడ్డికి భయం లేదని, భక్తి లేదన్న అనుమానం కలుగుతుందని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని ఎన్నికల ముందు చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పారని హరీష్ రావు అన్నారు. రూ. 2 లక్షలకు పైగా రుణం ఉన్న వాళ్ళు పై డబ్బు ఎందుకు కట్టాలి, ఆ డబ్బు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తానన్న నిబంధన ఏంటని ప్రశ్నించారు. నువ్వు చేసిన తప్పునకు రైతులకు ఎందుకు శిక్ష వేస్తున్నావని నిలదీశారు. పాక్షికంగానే రుణమాఫీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 31 రకాల కారణాలు చెప్పి సగానికి పైగా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. తక్షణమే రుణమాఫీ చేసి దేవుడి దగ్గర చెంపలు వేసుకోవాలని సూచించారు. కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు సిఎం రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు... ప్రత్యేక రాష్ట్రం లేదని... నువ్వు సిఎం అయ్యేవాడివి కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ అన్న మాటల్లో తప్పేముందని నిలదీశారు. మీ పాలనలో ప్రజలకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. ఈ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో చెప్పడానికి రెడీ... ఏం పొందారో చెప్పడానికి నువ్వు సిద్ధమా అని సవాల్ విసిరారు. అప్పులు, రైతుల సమస్యలు, ఆసుపత్రులు, తాగు నీరు, సాగు నీరు, కరెంట్, విద్య, వైద్యం, ఇలా అన్ని అంశాల్లో చర్చ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు.



రాష్ట్రంలో 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని హరీష్ రావు తెలిపారు. కోవిడ్ సమయంలోను కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని, కానీ మీ పాలనలో ఇప్పటికి రైతుబంధు పడటం లేదని అన్నారు. పోలీసులే తమ పోలీసులు కొట్టేలా చేశావని పేర్కొన్నారు. నేతన్నలు ఆత్మహత్యల పాలు చేస్తున్నావని, అశోక్ నగర్ లో నిరుదోగ్య యువతను వీపులు పగిలేలా కొట్టారని, దళిత బంధు కోల్పోయారని, రైతుబంధు కోల్పోయారని, గొర్రెలు కోల్పోయారని, చేప పిల్లలు కోల్పోయారని, ఉద్యోగాలు కోల్పోయారని, ప్రభుత్వ ఉద్యోగులు డిఏ కోల్పోయారని, శాంతిభద్రతలు కోల్పోయారని, జర్నలిస్టులు ప్రశ్నించే హక్కు కోల్పోయారని, తెలంగాణ ప్రజలు ప్రశాంతతను కోల్పోయారని అన్నారు. మొత్తంగా తెలంగాణ నెంబర్ 1 స్థానం కోల్పోయిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ నెంబర్ వన్ ఉంటే... రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్డు మీదకు వచ్చారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా పగ, ప్రతీకారం మానీ సీనియర్లను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. తెలంగాణ కోసం పోరాడింది బిఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వందేళ్ళ అభివృద్ధి చేస్తే.... రేవంత్ ఏడాది కాకముందే రాష్ట్రాన్ని వందేళ్ళ వెనక్కి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం మీద, పరిపాలన మీద దృష్టి పెట్టాలని సూచించారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికి రుణమాఫీ చేయాలని, రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో వేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, దేశపతి శ్రీనివాస్, ఎల్. రమణ, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆగన్న, వేములవాడ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహార్ రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి చందు, కందుల క్రాంతి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కూల్చివేతలు షురూ

మొదటి పేజి తరువాయి...

దీనితో సమగ్ర విచారణ జరిపిన మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, సంబంధిత అధికారులు 21 అక్రమణలు గుర్తించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రియలేస్టేట్ వ్యాపారం చేస్తున్న వెంచర్ల హద్దులను తొలగించారు. ఇది ఇలా ఉండగా, మంగళవారం జమ్మికుంట పట్టణంలో లక్షలాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని, మంటపాల పేరిట నిర్మాణం చేసిన అతిపెద్ద రేకుల షెడ్‌ను మున్సిపల్ సిబ్బంది జెసిబిలతో తొలగించడంతో, జడ్రా కూల్చివేతలు షురూవైయ్యాయని చెప్పవచ్చు. పట్టణంలో గత 10 సంవత్సరాలుగా తప్పుడు దస్తావేజులతో, తప్పుడు దృవీకరణ పత్రాలతో ఇంటి నెంబర్‌లు అడ్డదారిలో తీసుకుని, ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేపట్టిన వాటిని ఈ నెలలో పూర్తి స్థాయిలో కూల్చివేసి, ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటుందని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ సందర్బంగా మున్సిపల్ కమీషనర్‌ను ప్రభాతవార్త ప్రశ్నించగా.. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములను ఎంతటి స్థాయి వ్యక్తులు అక్రమించుకున్న, నిబంధనలకు



తిలోదకాలు ఇచ్చిన, ఊపేక్షించేది లేదని, ప్రభుత్వ భూములను కాపాడి, అర్హులైన పేదలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో టిపివో శ్రీధర్, టిపిఎస్ ప్రదీప్‌కుమార్, సానిటరి ఇన్‌స్పెక్టర్ బోళ్ల సదానందం, మున్సిపల్ జవాన్లు, పారిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల జిల్లా కార్యాలయంలో దీపావళి మామూళ్ల వసూళ్లు

మొదటి పేజి తరువాయి...

సిబ్బందితో మాకెందుకు అనుకుంటున్నారో ఏమో మిల్లర్లు ఆఫీసులోకి రాగానే దీపావళి మామూళ్ళు అంటూ ఆఫీసులో పనిచేసే వ్యక్తి రైస్ మిల్లర్ దగ్గరికి వచ్చి నోట్ బుక్ చేతిలో పెట్టి నీ మీల్లు పేరు ఉందా! లేదా చూసి దీపావళి మాముళ్ళు అంటూ మీల్లు పేరు ఎంత మామూళ్లు అన్నది అందులో రాస్తున్నారు.ఒక్క రైస్ మిల్లుకు రూ.1000/ రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. అయితే ఫోన్ పే లేకుంటే నగదు అక్కడే ముట్ట చెబుతున్నారు.జిల్లాలో 110 రైస్ మిల్లులు అంటే ఎంత వసూలు అవుతుందో అర్థం చేసుకోవచ్చు.ఆఫీసులో పని చేసే సిబ్బంది అందరి ముందే దర్జాగా ఆఫీసులో ఏలాంటి వణుకు బెణుకు లేకుండానే వసూలు చేస్తున్నారు.అంటే అందరికీ తెలిసే జరుగుతూ ఉంటుంది. కాబట్టి దర్జాగా వసూలు చేస్తున్నారు.బహిరంగ రహస్యమే. ప్రతి ఫైలు కదలాలంటే సిబ్బంది తోనే అవసరాలు ఉంటాయి. కాబట్టి ఇబ్బందులు పెడతారని భయంతో రైస్ మిల్లర్లు వీళ్లకు ఇస్తున్నట్టు తెలుస్తుంది.సంవత్సరం ఒక్కసారి దీపావళి అనుకుంటే లక్షల రూపాయలు ఇవే అవుతున్నాయి. కిందిస్థాయి సిబ్బంది ఇలా మామూళ్లు వసూలు చేస్తున్నారంటే..పై స్థాయిలో ఇంకెంత జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు..ఈ ఆఫీసులో తాత్కాలిక ఉద్యోగులుగా నియామకమై ముఖ్యమైన విభాగాలలో తిష్ట వేసి చక్రం తిప్పుతూ ఉన్నారు.అధికారులు బదిలీలపై వస్తూ,పోతూ ఉంటారు.ప్రతి స్థానిక సమాచారం నిమిత్తం తాత్కాలిక ఉద్యోగులపైనే ఈ కొత్తగా వచ్చిన అధికారులు కూడా ఆధారపడి ఉంటున్నారు.సమాచారం నిమిత్తం ఫోన్లు చేసిన కూడా సరిగా స్పందించరు అనే అపవాదు కూడా ఉంది. ఇంత జరుగుతున్న జిల్లా కార్యాలయంలో అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తారా?. సంవత్సరానికి ఒక్కసారి అని ఇలాంటి వ్యక్తులను వదలేస్తారా! చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారా చూడాలి. వివర ణజిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ ను వివరణ కోసం రెండుసార్లు ఫోన్ చేసిన అధికారులు స్పందించలేదు.







# నిబంధనలకు ఎక్సైజ్ మత్తు

మొదటి పేజి తరువాయి...

ప్రతి రోజూ ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని సమకూర్చే శాఖ అబ్కారీ శాఖ..అటువంటి శాఖలో బాధ్యతగా ప్రవర్తించాల్సిన అధికారులు నిబంధనలకు తిలోదకాలు వదిలేశారు....కరీంనగర్ జిల్లా మద్యపాన నిషేధ,అబ్కారీ శాఖలో అధికారులు,సిబ్బంది నిబంధనలు పాటించని వారిని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మామూళ్ల మత్తులో పడి ఆ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. అడ్డగోలుగా పర్మిట్ రూములు: కరీంనగర్ జిల్లాలో పర్మిట్ రూములు పాటించాల్సిన కనీస నిబంధనలు కూడా పాటించడం లేదు....పర్మిట్ రూమ్ నిబంధనల మేరకు లేకున్నా వాటిని అబ్కారీ శాఖ(ఎక్సైజ్) అధికారులు పర్యవేక్షించరు..పర్మిట్ రూమ్ దగ్గర నిబంధనలకు విరుద్ధంగా తినుబండారాలు,ఇతర వస్తువులు అమ్ముతున్నారు..అసలు నిబంధనలు ఏం చెప్తున్నాయంటే అక్కడ ఎటువంటి తినుబండారాలు అమ్మకూడదు.కూర్చోవడానికి ఎటువంటి ఏర్పాట్లు చేయకూడదు...పర్మిట్ రూమ్ విస్తీర్ణం కూడా నిబంధనల మేరకు ఉండవు..నిబంధనలు పాటించని పర్మిట్ రూములపై,అధికారులు చర్యలు తీసుకోకుండా అక్రమ ఆదాయానికి మార్గాలుగా వాడుకున్నట్లు సమాచారం.. మరోవైపు పర్మిట్ రూం పొందినవారు రెండేళ్ల పాటు మద్యం దుకాణం అద్దె చెల్లిస్తున్నారంటే ఏ స్థాయిలో వ్యాపారం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు... పేరుకే మద్యనిషేధ, నియంత్రణ శాఖ ...కానీ ప్రజలను మద్యం తాగించడంలో రాష్ట్రం లో ప్రథమ స్థానం లో నిలిపేందుకు పోటీపడుతున్నారు. అది చాలదన్నట్టు ఆబ్కారీ శాఖను అవినీతికి కేరాఫ్ అడ్రస్ మార్చడంలోనూ పోటీపడటం కరీంనగర్ అధికారులకే చెల్లింది.

# హాస్టల్స్ మరమ్మత్తుల ప్రతిపాదనలు సమర్పించాలి

మొదటి పేజి తరువాయి...

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి జిల్లాలో బీసీ, ఎస్సీ గురుకులాలు, సంక్షేమ హాస్టల్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ గురుకులాలను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేయాలని, అక్కడ విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులు పరిశీలించాలని, హాస్టల్స్‌లో చేపట్టిన మరమ్మత్తు పనులు, పిల్లలకు అవసరమైన ఇతర మౌళిక వసతుల ప్రతిపాదనలు తయారు చేసి నవంబర్ 20 నాటికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రెసిడెన్షియల్, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పిల్లల భోజనలో వాడే కూరగాయల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వార్డెన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం

- కాలినడక వెళ్తున్న నలుగురు మహిళలను ఢీకొట్టిన కారు
- ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.




పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కాలి నడకన వెళ్తున్న నలుగురు మహిళలను అతి వేగంగా వచ్చిన కారు వెనుక నుంచి ఒక్కసారిగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పెద్దపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి పట్టణం ఉదయ్ నగర్‌కు చెందిన కుక్క అమృత (50), కుక్క భాగ్య (48) ఈ ఘటనలో మృతి చెందగా, మరో ఇద్దరు మహిళలు కుక్క పద్మ, కుక్క కాంతమ్మకు తీవ్రగాయాలు అయ్యాయి. ఉదయ్ నగర్‌కు చెందిన నలుగురు మహిళలు సోమవారం సాయంత్రం స్థానిక రంగంపల్లిలోని ఆర్ఆర్ గార్డెన్‌లో కూలీ పనులకు వెళ్లారు. ఈ క్రమంలో పనులు ముగించి మంగళవారం వేకువజామున 4.30గంటల సమయంలో తిరిగి ఉదయ్ నగర్‌లోని వారి ఇండ్లకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ఆదర్శ నగర్ వద్ద నలుగురు మహిళలను కరీంనగర్ నుంచి గోదావరిఖని వైపు వస్తున్న ఓ కారు అతి వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది. ఆపై కారు డ్రైవర్ కారును ఆప కుండా అక్కడి నుంచి పరార య్యాడు. ఈ సంఘటనలో కుక్క అమృత, కుక్క భాగ్య అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు కుక్క పద్మ, కుక్క కాంతమ్మ తీవ్ర గాయపడగా, స్థానికంగా ఉన్న చికెన్ సెంటర్ నిర్వహకుడు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గాయపడ్డ వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసు కున్న పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు




సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రస్తుతం కుక్క పద్మ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఆమెను కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా, మరో మహిళ కుక్క కాంతమ్మ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అయితే మహిళలను ఢీకొన్న కారును గుర్తించేందుకు సిసి కెమరాల ద్వారా పరిశీలిస్తున్నట్లు పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ తెలిపారు. త్వరలోనే నిందుతున్ని పట్టుకుంటామని తెలిపారు. కాగా కుక్క అమృతకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉండగా, కుక్క భాగ్యకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఒకే కాలనీకి చెందిన నలుగురు మహిళలు రోడ్డుకు ప్రమాదం గురి కాగా, అందులో మహిళలు మృతి చెందడం, మరో మహిళ పరిస్థితి విషమంగా ఉండటంతో ఒక్కసారిగా ఆ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన

పెగడపల్లి- ప్రభాతవార్త :



భూ సేకరణకై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, అదికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపిడివోల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపివోల సంఘం ప్రధాన కార్యదర్శి మహేంధర్, తహసీల్దార్ రవీంధర్, నయాబ్ తహసీల్దార్ రాజశేఖర్, ఆర్ఐలు శ్రీనివాస్, జమున, కార్యాలయ సిబ్బంది తదితరులు నిరసన తెలిపారు.

## విద్యుత్ భద్రత మా లక్ష్యం

### విద్యుత్ శాఖ డిఈ రాజిరెడ్డి

పెగడపల్లి- ప్రభాతవార్త :

విద్యుత్ భద్రత మా లక్ష్యం అని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారిద్దాం అని విద్యుత్ శాఖ డిఈ రాజిరెడ్డి పెర్కొన్నారు. మండలంలోని నందగిరి గ్రామంలో మంగళవారం విద్యుత్ అదికారులు పొలం బాట నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అవగహన కల్పించారు. డిఈ మాట్లాడుతూ రైతులు లోవోల్టేజీ సమస్య రాకుండా మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, కొత్త విద్యుత్ కనెక్సన్ కోసం మీ సేవా కేంద్రంలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యుత్ పరంగా ఎమైన సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి, టోల్ ఫ్రీనెంబరు 1912కు సమాచారం అందించాలని సూచించారు. పొలాల చుట్టు అక్రమంగా విద్యుత్ కంచె ఏర్పాటుచేయవద్దని తద్వారా రైతులు, పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలన్నారు. వ్యవసాయ పొలాల వద్ద స్టాటర్లు, ఫ్యూసులు, స్టాటర్ బాక్స్‌లు న్యాణతగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి ఎడిఈ వరుణ్‌మార్, ఎఈ వెంకట్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆదర్శ పాఠశాల లో మంగళవారంవిద్యార్థులకు స్థానిక ఎస్ఐ వెంకటేష్ సైబర్ నేరాల పట్ల అవగాహనా కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్బాయిలు డ్రగ్స్ జోలికి వెళ్ళద్దు అని ఒకవేళ వారికీ డ్రగ్స్ గురించి ఏమైనా సమాచారం తెలిసిన 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి సూచించారు. షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రతఆన్లైన్ మోసాలపై ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా . ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్ ,ప్రిన్సిపాల్ సత్యనారాయణ,మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంగళవారంత తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకున్న స్వామీజీకి ఈవో వినోద్ కుమార్, అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో నిర్వహించిన గో పూజలో స్వామీజీ పాల్గొన్నారు. స్వామీజీని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు.

## నేరాలు-దారుణాలు

## కమలాపూర్ లో లక్షల విలువైన అక్రమ పిడిఎస్ బియ్యం స్వాధీనం

- అక్రమ రవాణా పై కఠిన చర్యలు
- ఎస్ఐ వీరభద్ర రావు

కమలాపూర్, ప్రభాత వార్త:



టాస్క్‌ఫోర్స్, కమలాపూర్ పోలీసులు వరుస దాడులు నిర్వహించి అక్రమంగా రవాణా చేయబడిన, నిల్వ చేసిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యాన్ని మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వీరభద్ర రావు తెలిపారు. కమలాపూర్ పోలీస్ సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో పంగిడిపల్లి కి చెందిన ఆశల శ్రీకాంత్ కు చెందిన అశోక్ లేలాండ్ వాహనం (టిఎస్ 02 యుఏ 2127) లో రూ. 1,63,800 విలువైన 42 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని, 85 బస్తాలు 50 కిలోల వాటిని పంగిడిపల్లి గ్రామానికి చెందిన ఆశల శ్రీకాంత్ తరలిస్తుండగా మర్రిపల్లి గూడెం గ్రామ శివారులో టాస్క్‌ఫోర్స్, కమలాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశారు. అలాగే కమలాపూర్ గ్రామ శివారులోని పంగిడిపల్లి రోడ్డులో గల సాంబశివ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 1,05,300 విలువైన 27 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. యజమాని బెజ్జంకి శ్రీనివాస్ పై కేసు నమోదు చేశారు. అనంతరం ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్ల బాబు తన బంధువుల గ్రామంలోని పంగిడిపల్లిలో నిల్వ ఉంచిన 39 వేల విలువైన మరో 10 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతని పై కూడా కేసు నమోదు చేశారు. పై ముగ్గురిని అరెస్టు చేసి బెయిల్ పై విడుదల చేసినట్లు ఎస్ఐ వీరభద్ర రావు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖకు అప్పగిస్తామని ఎస్ఐ తెలిపారు.

## మంత్రి పొన్నంను కలిసిన గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను మంగళవారం హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు తన ఎన్నికకు సహకరించేందుకు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందునూరి పోశాలు, టికే రాజు తదితరులు ఉన్నారు.

## పోలీస్ విధులను ఆటంకపరిచిన యువకుడిపై కేసు నమోదు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన బురికి సంతోష్‌కుమార్ అను యువకుడిపై పోలీస్ విధులను ఆటంక పరిచిన ఘటనలో కేసు నమోదు చేసి రిమాండుకు పంపించినట్లు ఎస్సై బండి రాజేష్ మంగళవారం రోజున విలేకరుల సమావేశంలో తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ బురికి సంతోష్ అనునతడు ఇదే గ్రామానికి చెందిన ముక్కెర రమేష్‌ను తన ఇంటి ముందు బూతులు తిట్టుచూ కొడుతున్న సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్ళగా పోలీస్ వారిని మీరు నా ఇంటికి వచ్చే హక్కు మీకు ఎక్కడిది అంటూ దురుసుగా ప్రవర్తించి, విధులను సైతం ఆటంకం పరచడంతో సంతోష్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణకు ఎవరైనా ఆటంకం కలిగించినట్లు అయితే అట్టి వారిపై కఠిన చర్యలు చట్ట ప్రకారం తీసుకోవడం జరుగుతుందని ఎస్సై బండి రాజేష్ తెలిపారు.

# రైతుల సమస్యల పరిష్కారానికే పాదయాత్ర

### -సంజయ్ పాదయాత్రలో భారీగా పాల్గొన్న రైతులు

కోరుట్ల, ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని, రైతుల సమస్యల పరిష్కారానికే పాదయాత్ర చేపడుతున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ మంగళవారం పాదయాత్ర చేపట్టగా, తన తల్లి సరోజన ఆశీర్వాదం తీసుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. స్థానిక క్యాంపు కార్యాలయం నుండి చేపట్టిన పాదయాత్రను మాజీ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు ప్రారంభించారు. ఎమ్మెల్యే సంజయ్ రైతులతో కలిసి సుమారు 25కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్న సమయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌లు జగిత్యాల మండలంలోని చల్‌గల్‌లో సంజయ్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చకపోవడం సరికాదన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, నిరుద్యోగభృతి, 5వందల బోనస్ వంటి ఏ ఒక్క పథకాన్ని అమలు చేయకుండా మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని కోరుతూ కోరుట్ల నుండి జగిత్యాల వరకు పాదయాత్ర చేపట్టామన్నారు. తాను రైతులకు అండగా ఉండి కొట్లాడుతానని, రైతులతో పాటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందికీ ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చే వరకు తాను ఉద్యమి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ తుల ఉమ, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మాజీ ఎంపీపీ తోట నారాయణ, మాజీ జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్‌లతో పాటూ పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాసర త్రిపుల్‌ఐటీ ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబానికి న్యాయం చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



నిర్మల్ బాసర త్రిపుల్‌ఐటీలో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేని సునీల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని మృతి చెందిన విషయం తెలుసుకొని పరామర్శకు వెళితే విద్యార్థులకు న్యాయం చేయకుండా, న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులను అడ్డుకున్నా యూనివర్సిటీ అధికారులు, ప్రైవేట్ సిబ్బందిని, సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణ రహితంగా దాడి చేయడం బాధకరమన్నారు. గతంలో కూడా ఇక విద్యార్థిని చనిపోతే ఇలానే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయించారు. ఈ సమావేశంలో జోనల్ ఇంచార్జీ నిఖిల్, జశ్వంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప శబరిమల యాత్ర బస్ బుకింగ్

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ కార్యాలయంలో కోరుట్ల పట్టణంలోని ఆడెపు శంకర్ అయ్యప్ప గురుస్వామి బృందం సమావేశం ఏర్పాటు చేసి అయ్యప్ప స్వామి శబరిమల యాత్రకు బస్ బుకింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం శబరిమల యాత్ర వివరాలను అడిగినప్పుడు టీజీఎస్ ఆర్టీసీ శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా, సుఖవంతంగా ఉందని, ఎటువంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చామన్నారు. ఈ సంవత్సరం కూడా టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో బస్సును శబరిమల య ఆత్రకు బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఆడెపు శంకర్, శ్రీనివాస్, ఆనంద్‌స్వామి, నటరాజ్, ఆఫీస్ సూపరెండెంట్ గంగారాం, డిప్యూటీ సూపరెండెంట్ బాబు, ట్రాఫిక్ సూపరెండెంట్ వర్గిలాల్, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ, ఈడబ్యూ ఫ్లై మెంబర్ జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

### సజావుగా కొనసాగుతున్న కుటుంబ సమగ్ర సర్వే

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కులగణన పై ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వే 94 మంది ఎన్యూమారేటర్లు, 10 మంది సూపర్‌వైజర్ల సమక్షంలో సజావుగా కొనసాగుతున్నట్లు మండల ప్రత్యేక అధికారి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డి. కొమురయ్య, ఎంపిడివో మెరుగు శ్రీధర్ లు మంగళవారం తెలిపారు. సర్వేలోని అంశాలన్నింటిని ఆయా కుటుంబ యజమానులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా సహకరిస్తున్నట్లు వారు తెలిపారు.

## కులగణన సర్వే గడువును పెంచాలి

### తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ డిమాండ్

బుగ్గారం ప్రభాతవార్త 12 నవంబర్ :



రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే గడువును పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టీ.పి.యు.ఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వాన్ని కోరారు. కుల గణన సర్వేలో ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని రోజుకు 6 నుండి 8 కుటుంబాలను సర్వే చేసేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధికారులు రోజుకు ఇన్ని ఇండ్లు సర్వే అని లక్ష్యములు పెట్టి ఉపాధ్యాయులపై ఒత్తిడి తేవడం సరికాదని అదేవిధంగా 150 ఇండ్లు దాటిన ఎన్యుమరేటర్లకి అదనంగా ఇంకో ఉపాధ్యాయుని ఎన్యూమానిటర్లుగా నియమించాలని కోరారు. ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులకి స్వేచ్ఛ ఇవ్వాలని అప్పుడే సర్వే విజయవంతం అవుతుందని ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 15వ కార్తీక పౌర్ణమి పర్వదినం ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మహిళలు తగిన జాగ్రత్తలు పాటించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు వమిళలు తగిన జాగ్రత్తలు పాటించాలని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ సూచించారు. ద్విచక్రవాహనంపై మహిళలు వెళ్లేటప్పుడు వారి చీర కొంగులు, చున్నీలు జాగ్రత్తగా ఉండేలా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశాలున్నాయని అన్నారు. చీరకొంగులు, చున్నీలు వాహన చక్రంలో ఇరుక్కుపోయి ప్రమాదాలు జరగడమే కాకుండా వారి మెడ చుట్టూ చీర, చున్ని చుట్టుకొని బండిపై నుంచి పడిపోయి చనిపోయే అవకాశాలున్నాయని తెలిపారు. వాహనం ఎక్కేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ మహిళలు ప్రయాణించాలని సూచించారు.




## సంస్థాగత ఎన్నికల కార్యసాల సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల కార్యసాల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు పల్లె గంగారెడ్డి, చాడ శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ రాబోయే సంస్థాగత ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురే విధంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కష్టపడాలని సూచించారు. అనంతరం కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, బోగ శ్రావణి, బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్‌లతో పాటూ పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి ప్రభాకర్ నేటి యువతరానికి ఆదర్శం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



కార్మికుల, కర్షకుల, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతర కమ్యూనిస్టు పోరాట యోధుడు, కార్మికుల ఆశాజీవి స.ప్రభాకర్ ఆశయాలు నేటి తరాలకు ఆదర్శప్రాయమని పలువురు అన్నారు. సి.ప్రభాకర్ 91వ జయంతిని స్థానిక సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ కార్మికులకు వేతనాలతో పాటూ బోనస్ పీఎఫ్ కరువు భత్యం, పెన్షన్ చట్టాల కోసం తన జీవిత కాలమంతా యాజమానులతో ప్రభుత్వాలతో పోరాటాలు ఉద్యమాలు చేసి కార్మికుల ఐకమత్యం చేస్తూ ఈ చట్టాలు సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చెన్న విశ్వనాథం, రాస భూమయ్య, చింత భూమేశ్వర్, తిరుపతి, పెద్దదేవన్న, సుతారి రాములు, మౌలానా, శాంత, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఆధారంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రణాళికలు

కోరుట్ల, ప్రభాతవార్త



సామాజిక, ఆర్థిక ఉపాధి రాజకీయ కుల వివరాల సేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో గల్ఫ్ వలస కార్మికుల కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొనాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నారై సెల్ చైర్మెన్ డాక్టర్ బి.ఎం.వినోద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీఎస్ఆర్ అధినేత చెన్నమనేని శ్రీనివాస్‌రావులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ దేశాలకు వెళ్లారని చెబితే రేషన్ కార్డులు తీసేస్తారని, రైతుబంధు కట్ చేస్తారని, ఇతర సంక్షేమ పథకాలు వర్తించవని బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. గల్ఫ్ కార్మికులందరిది ఒకే కులం, ఒకే వర్గమన్నారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీఓ ప్రకారం గల్ఫ్ మృతులకు రూ. 5లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు సమస్యలు విన్నవించుకోవడానికి ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయండి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో మాలల కోసం జరిగే మహా పాదయాత్రను మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య అన్నారు.మంగళవారం మాలల మహా పాదయాత్ర గోడపత్రిని వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.అనంతరం మాల సంఘం నేతలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు అద్దంకి దయాకర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఈనెల 25 భద్రాచలం నుండి పాదయాత్రను ప్రారంభించడానికి సంపూర్ణ ఏర్పాట్లు పూర్తయ్యాయని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య తెలిపారు.16 జిల్లాల్లోని 35 అసెంబ్లీ నియోజకవర్గాల్లో డిసెంబర్ 1 వరకు పాదయాత్ర చేయడానికి ముందుకు వచ్చారని,డిసెంబర్ 1న హైదరాబాద్‌లో మాలల మహాసంగ్రామ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదిన రాయపట్నం మీదుగా జగిత్యాల వరకు సాగే మహా పాదయాత్రకు ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని మహాపాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఉపకులాల వర్గీకరణను వెంటనే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జగిత్యాల జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు పోనగంటి రాజన్న,చెనెల్లి సుమన్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యాక్ష,కార్యదర్శులు పులి లక్ష్మణ్,జూపాక కిరణ్,మండల ఉపాద్యాక్షుడు అలుగునూరి సతీష్,మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రేచపల్లిలో జరిగిన పోగుల లత అంతిమ యాత్ర

**-రాష్ట్ర నలు మూలల నుండి తరలి వచ్చిన ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు**

**- వరకట్న చావులకు వేధింపులకు వ్యతిరేకంగా నినాదాలు**

**- పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చిన సంఘాలు**

సారంగాపూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లో రెచపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం కుమార్తె పోగుల (చంద) ల తఈ నెల 8 శుక్రవారం అదనపు వరకట్న వేధింపులతో దారుణ హత్య కు గురైనట్లు తన తల్లి మల్లీశ్వరి పేర్కొన్న సంఘటన చోటు చేసుకుంది. కన్న కూతురు అత్యక్రియాలకు జగ్గల్ పూర్ జైల్ లో నిర్బంధం లో ఉన్న రాజేశం కోసం ప్రయత్నాలు చేసినా ఫలించలేదు లత తండ్రి రాకపోవడం తో ఆమె అంతిమ యాత్ర మంగళ వారం రేచపల్లి గ్రామంలో జరిగింది. ఈ అంతిమ యాత్రకు రాష్ట్ర నలు మూలల నుండి ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు తరలి వచ్చాయి. గ్రామస్తులు, జిల్లా వాసులు కూడా అధిక సంఖ్యలో ఈ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ లత హత్య పట్ల నిరసనలు తెలుపుతూ, వరకట్నాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వరకట్న దురాచారంతో భర్త, అత్త మామలచే క్రూరంగా హత్య చేయబడ్డ పోగుల లత పట్ల సరైన న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని తేల్చి చెప్పారు. పోగుల లతకు జోహార్లు అర్పిస్తూ ప్రజా సంఘాల వారు, హక్కుల సంఘాల వారు, మహిళా సంఘాల వారు మాట్లాడారు. హంతకులను, వారి వెంట ఉండి ధలారులుగా వ్యవహరిస్తున్న వారిని ప్రభుత్వం వెంటనే చట్ట ప్రకారము కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. "లత హత్య" ను ఆత్మహత్యగా చిత్రీకరించిన వారితో పాటు అండగా ఉన్న దళారీ మాఫియాను ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. ప్రజలారా.... ప్రజాస్వామిక వాదులారా.... మహిళలపై జరుగుతున్న కుటుంబ హింస, లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడుదాం అంటూ నినాదాలు చేశారు. రేచపల్లి గ్రామంలోని ప్రజా కూడలి ప్రదేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమార స్వామి, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ ఉద్యమ కారుడైన తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి లతో పాటు పలువురు మాట్లాడుతూ.... పెండ్లి అయిన ఆరు నెలల నుండి పోగుల లత వరకట్న వేధింపులకు గురైన తీరు, పలు మార్లు జరిగిన పంచాయతీల వివరాలు, రాసుకున్న పాబందులు, హత్య పట్ల వారు గత ఐదు రోజులుగా చేపట్టిన నిజ నిర్ధారణలో వెల్లడైన పలు కీలక అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. ఇలాంటి దుర్మార్గపు హత్యలు, వరకట్న వేధింపులు పునరావృతం కాకుండా మహిళలు, ప్రజా సంఘాలు, హక్కులు సంఘాలు కలిసి పోరాటాలు చేయాలని, ఏ ఆడబిడ్డకు కూడా అన్యాయం జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కండ్లు తెరచి, చిత్త శుద్ధితో మహిళలపై, యువతులపై జరుగుతున్న దాడులు, హత్యలు,, హింసలు, వేధింపులు, వరకట్నాలపై కఠినమైన చర్యలుచేపట్టాల్సిందిగా వారు కోరారు. ఈ అంతిమ యాత్రలో పౌర హక్కుల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు, సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజు గోపాల్, ప్రతినిధులు నార వినోద్ బొడ్డుపల్లి రవి, కడ రాజయ్య , పుల్ల సుచరిత, హైదారాబాద్ ప్రతినిధులు బాబు, విజయ్, హనుమంతరావు, వరంగల్ జిల్లా ప్రతినిధులు రమేష్, చందర్, జయంతు, సారంగపాణి, అదిలాబాద్ జిల్లా ప్రతినిధులు బుద్ధ సత్యం, పోశం సారయ్య, చైతన్య మహిళా సంఘం ప్రతినిధులు అనిత, శ్రీదేవి, పద్మ కుమారి, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు పొన్నం రాయమల్లు, సాన నారాయణ, పెద్దన వెని రాగన్న, మాసర్తి రాజిరెడ్డి, ఐద్వా నాయకురాలు వెల్గొండ పద్మ, నేషనల్ హుమాన్ రైట్స్ కౌన్సిల్ ఎన్.జి.ఓ. ప్రతినిధులు నక్క గంగారాం, విరసం నేత బాలసాని రాజన్న, పెద్ద పెల్లి జిల్లా నుండి రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న బియ్యాల స్వామి, గాండ్ల మల్లేశం, గుమ్మడి కొమరయ్య, పొన్నం రాయమల్లు, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఉద్యమకారులు రామిండ్ల బాబు, సుశీల, పోనకంటి కైలాసం, పొన్నం రాయమల్లు భారత్ బచావో నాయకులు నారాయణ, పోగుల లత కుటుంబీకులు, ఆమె తల్లి పక్షాన బంధు మిత్రులు, హక్కుల నేత పోగుల రాజేశం అభిమానులు, ప్రజా సంఘాల, హక్కుల సంఘాల, మహిళా సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల, మండలాల, జిల్లాల మాజీ ప్రజా ప్రతినిధులు,చుట్టుపక్క గ్రామాల , వివిధ ప్రాంతాల ప్రజలు అంత్యక్రియలకు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్,కాడా స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి,ఇతర రెవెన్యూ అధికారులపై దుద్యాల మండలంలో జరిగిన దాడికి నిరసనగా జగిత్యాల జిల్లా సముదాయంలో రెవన్యూ ఉద్యోగులు,టిఎన్జీవోలు,జెఎసి నాయకులు నల్ల బ్యాడ్జ్‌లు ధరించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,రెవెన్యూ డివిజినల్ అధికారి పి.మధు సూదన్,ఆర్డీవో మెట్‌పల్లి ఎన్.శ్రీనివాస్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ తరపున మాట్లాడుతూ వికారాబాద్ కలెక్టర్, సిబ్బందిపై జరిగిన దాడి చాలా బాధాకరమని, ప్రభుత్వం ద్వారా ఫార్మా సిటీ కొరకు భూసేకరణ కొరకు వెళ్లిన ఉద్యోగులపై దాడి చేయడం చాలా బాధకరమని ఈ దాడిని ఖండిస్తు న్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, టిఎన్జీవో నాయకులు,వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

# బీర్‌పూర్ శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానంకు వెండి మకర తోరణం సమర్పణ

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానంకి బీర్‌పూర్ వాస్తవ్యులు కీ.శే వంగపల్లి సీతమ్మ-జగ్గారావు వారి దివ్య ఆశీస్సులతో రూ.6.20 లక్షల రూపాయలు విలువ చేసే 6 కెజీల వెండితో తయారుచేసిన మకర తోరణం స్వామివారి దేవస్థానంకు వారి కొడుకులు,కోడళ్లు,కూతుళ్లు,అల్లుళ్లు,మనవాళ్లు మనవ రాలు,అంతా కలిసి స్వామివారికి కైంకర్యం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది కార్య నిర్వాహణాధికారి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన ఆరేళ్ల గంగయ్యకు అనారోగ్యం వలన మంజూరైన 14,500 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదేశాల మేరకు రేకులపల్లి మాజీ సర్పంచ్ బాలసాని మొండయ్య,భూమారావు,కాంగ్రెస్ యూత్ నాయకులు అఖిల్‌గౌడ్,జాడి నగేష్,అంజి,శ్రీనివాస్,గోపాల్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు.కష్టకాలంలో తమ కుటుంబానికి సిఎం సహాయనిధి ద్వారా సహాయంగా పొందుటకు కృషి చేసినటువంటి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీర్‌పూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలకు రేకులపల్లి కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారులపై దాడి అమానుషం

**-టీపెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్,అదనపు కలెక్టర్,రెవెన్యూ అధికారులపై దాడి అమానుషమని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు,రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ గౌరవ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా సంఘ నాయకులతో ఆయన విలేకరులతో మాట్లాడారు.అధికారులపై దాడికి ఉసిగొల్పిన దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపికి తమ అసోసియేషన్ తరుపున పిర్యాదు చేశామన్నారు.భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరుగకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాద్యాక్షులు వెల్మల ప్రకాష్‌రావు,ఎండి యాకూబ్,పూసాల అశోక్‌రావు,సత్యనారాయణ,పబ్బా శివానందం,రాజేశ్వర్,కరుణ,తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం

**-పురుగుల మందు సేవించిన రైతు..**

**-108 వాహనంలో చికిత్స నిమిత్తం తరలింపు..**

మానకొండూర్, ప్రభాతవార్త :



తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటన మంగళవారం మానకొండూర్ లో చోటు చేసుకుంది. బాధిత రైతు దేవంపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ రవి (55) తెలిపిన వివరాల ప్రకారం.. తనకు తమ్ముడు ఇద్దరు అక్కా చెల్లెలు ఉన్నారు.గత కొద్ది మాసాల క్రితం తండ్రి లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి పేరు మీద గ్రామ శివారులో సర్వేనెంబర్ 185బి..196సి లో మూడెకరాల 12 గుంటల వ్యవసాయ భూమి ఉంది. తన తండ్రి పేరు మీద గల భూమిని రవి తమ్ముడు హరీష్ తల్లి రాజమ్మ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించడానికి మూడు రోజుల క్రితం ఆన్లైన్లో స్లాట్ బుక్ చేశాడు.



ఈ విషయం తెలుసుకున్న రవి రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ మూడు రోజులుగా తిరుగుతున్నాడు. భర్త పేరున భూమి భార్యకు విరాసత్ చేయడానికి కొడుకులతో సంబంధం లేదని కాబట్టి నిబంధన ప్రకారం రాజమ్మ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తహసిల్దార్ రాజేశ్వరి అన్నారని రవి ఆరోపించారు. తల్లి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి తనకు భూమి దక్కకుండా చేయడానికి తమ్ముడు హరీష్ ప్రయత్నం చేస్తున్నాడని, తాసిల్దార్ కు వివరించినప్పటికీ నిలుపుదల చేయకుండా మంగళవారం తల్లి పేరున తాహసిల్దార్ రిజిస్ట్రేషన్ విరాసత్ చేస్తున్నారని సమాచారం తెలుసుకుని రిజిస్ట్రేషన్ చేయవద్దు అంటూ మొరపెట్టుకున్నాడు. దీంతో మనస్థాపానికి గురైన రైతు రవి వెంట తెచ్చుకున్న పురుగుల మందు కార్యాలయం ఎదుట సేవించాడు. తన న్యాయం చేయాలని లేదంటే ఆత్మహత్య శరణ్యం అంటూ గోడు వెల్లబోసుకున్నాడు. కార్యాలయానికి వచ్చిన రైతులు 108 వాహనానికి సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**రిజిస్ట్రేషన్‌చేయలేదు...**

**మానకొండూర్**

**తాసిల్దార్ రాజేశ్వరి..**

దేవంపల్లి గ్రామానికి చెందిన కొయ్యెడ రాజమ్మ, తన భర్త లచ్చయ్య మృతి చెందగా, అతని పేరున గల 185బి, 196సి సర్వేనెంబర్లో గల 3 ఎకరముల12 గుంటల భూమిని విరాసత్ ద్వార రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి స్లాట్ బుక్ చేసుకుంది. పెద్ద కుమారుడైన రవి రిజిస్ట్రేషన్ను నిలుపుదల చేయాలని ఫిర్యాదు చేయగా విచారణ నిమిత్తమై రిజిస్ట్రేషన్ చేయకుండా నిలుపుదల చేయడం జరిగిందని మండల తాహసిల్దార్ రాజేశ్వరి ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త



మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జువ్వాడి నర్సింగ రావు నివాసంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు పదిమంది మెట్పల్లి మండల, పట్టణ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ది దారులకు 2లక్షల 7500 విలువగల చెక్కులను పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం మంగళవారం పంపిణీ చేశారు . అనంతరం అధ్యక్షులు జెట్టి లింగం మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని . ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికి కొంతమేర లబ్ధి చేకూర్చిన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ద్వారా లబ్ది పొందుతారని ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ శంకర్, బాల్కొ శంకర్రావు, ప్రతాపరెడ్డి, నాయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దాము సేవలు మరువలేనివి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెటుపల్లి దివంగత మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణారెడ్డి(దాము)మెటుపల్లి ప్రాంతంలో చేసిన,అభివృద్ధి, ప్రజా సేవలు మరువలేనివని బీజేపీ నేతలుఆయన సేవలను కొనియాడారు. దాము16వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి, ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి,ఇళ్లేందుల కృష్ణమాచారి, రాష్ట్ర ఐఎస్పిఏ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, సుంకేట విజయ్, మారంపల్లి శ్రీనివాస్, కె ఆర్ గణేష్, గంప శ్రీనివాస్, జగన్, కొండ్లెపు శ్రీనివాస్, శ్రీకర్ గౌడ్, దొంతుల రాజకుమార్, మర్రి నర్సయ్య, నిర్మల్ శ్రీనివాస్, జయ కృష్ణ, వేముల రవీందర్, ఆడెపు రాజేశ్వర్, చింతల శ్రీకర్ గౌడ్ పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే జ్యోతిదేవి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి మృతి కాంగ్రెసు పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి తాటిపర్తి శోభారాణి అన్నారు. మెటుపల్లి లో దివంగత ఎమ్మెల్యే కొమోరెడ్డి రాములు నివాసంలో జ్యోతిదేవి చిత్రపటం వద్ద మంగళవారం ఆమె నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జ్యోతీదేవి సేవలను కొనియాడారు.వీరి వెంట కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కొమిరెడ్డి రాంచందర్ తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

గంభీరావుపేట, ప్రభాతవార్త :

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వము విఫలమైందని బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలైన నాలుగు వేల పెన్షన్. నిరుద్యోగులకు 2500 నిరుద్యోగ భృతి. ఆడబిడ్డలకి కల్యాణ లక్ష్మి అమలుతోపాటు అదనంగా తులం బంగారం ఇస్తానని ఎన్నో గొప్పలు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. కెసిఆర్ కేటీఆర్ నాయకత్వంలో ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని హెచ్చరించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై పోరాడుతామని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాపగారి అక్షయ .నారాయణ గౌడ్. నవీన్. అనిల్ సాయి. గణేష్. కట్టసాయి. నవీన్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదింటి అమ్మాయి వివాహం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని సిర్పూర్ గ్రామంలో నివసిస్తున్న జైదోలు వరలక్ష్మి యాదమ్మ శ్రీను వారిది నిరుపేద కుటుంబం అని ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ కు సమాచారం తెలుపగా ట్రస్ట్ వారు వెళ్లి వివరాలు తెలుసుకొని పెళ్లికి కావలసిన పెళ్లి కూతురుకి పుస్తె మట్టెలు,పట్టు చీర , 25 కేజీ రైస్ బ్యాగ్ మంగళవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ గౌడ్,బాపురెడ్డి,రవీందర్, మణిదీప్,శివ, చింటూ,ప్రశాంత్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐఎంఏ సభ్యుడిని సన్మానించిన బిజెపి నాయకులు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎన్నికలలో (ఐఎంఏ) రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా రెండవ సారి గెలుపొందిన డాక్టర్,బీజేపీ నాయకులు ముత్యాల వెంకటరెడ్డి ని బీజేపీ నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా శాలువా కప్పి పుష్పగుచ్చలతో సత్కరించడం జరిగింది. వైద్య వృత్తిని దైవంగా భావిస్తూ, ఇటు సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాల్లో ముందుండే వెంకట్ రెడ్డిని ప్రశంసిస్తూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గుంటుక గంగాధర్, తోకల సత్యనారాయణ, భోగ దత్తు గుంటుక హనుమాన్లు భూత్కూరి రాజారెడ్డి గోనెల రాజారెడ్డి చంద్రం పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ,యాదగిరి బాబు ,కృష్ణమాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి నరేందర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, గణేష్, సుంకేటి విజయ్, బొడ్ల నరేష్, చింతల శ్రీకర్గౌడ్, గంప శ్రీనివాస్, మొరంపెల్లి శ్రీనివాస్ ,గాజంగి జయకృష్ణ, ఓంకార్ అంజయ్య, నరసయ్య వేముల రవి భాస్కర్ నరసయ్య అంబాల జగన్ ,శ్రీనివాస్ చారి రాజేశ్వర్ రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై దాడి అమానుషం

**- టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరిఆశోక్ కుమార్**

మెట్‌పల్లిటౌన్,ప్రభాతవార్త:

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్,అదనపు కలెక్టర్,రెవెన్యూ అధికారులపై దాడి అమానుషమని తెలంగాణ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు,రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ గౌరవ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.మంగళవారం మెట్ పల్లి లో సంఘ ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు.అధికారులపై దాడికి ఉసిగొల్పిన,దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డి.జి.పి.కి.తమ అసోసియేషన్ తరపున ఫిర్యాదు చేశామన్నారు.భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరుగకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గంగాధర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివా నందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,జిల్లాసహాయ అధ్యక్షుడు పుప్పాల హనుమంత రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపు సకాలంలో జరిగేలా చర్యలు

**-ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష**

సిరిసిల్ల బ్యూరో , నవంబర్ 12, ప్రభాతవార్త



జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం, రైస్ మిల్లులకు లేదా ఇంటర్మీడియట్ గోదాములకు తరలింపు తదితర అంశాల పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 1488 మంది రైతుల నుంచి 107 కోట్ల 86 లక్షల విలువ చేసే 46 వేల 490 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 336 మంది రైతులకు 995 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి 2 కోట్ల 30 ఒక లక్ష నిధులు చెల్లించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంలో రాష్ట్రంలోనే సిరిసిల్ల జిల్లా 5వ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు లేదా ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టం పోయే అవకాశం ఉందని , ఈ నేపథ్యంలో ధాన్యం తరలింపు అలసత్వం వహించ వద్దని అన్నారు. ధాన్యం తరలింపు కోసం ఎక్కడ వాహనాల సమస్య ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర వాహనాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం తరలింపు కేటాయించిన వాహనాలు ఎక్కడ 6 గంటల కంటే ఎక్కువ ఆగడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు ధాన్యం దింపడంలో ఎక్కడైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే ఇంటర్మీడియట్ గోదాములకు ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం తరలింపు వాహనాలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు. 300 క్వింటాళ్ల ధాన్యం కంటే అధికంగా కొనుగోలు చేసిన కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా ధాన్యం డబ్బులు లభించేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిఫై చేయాలని కలెక్టర్ సూచించారు.గంభీర్ రావు పేట్, ఇల్లంతకుంట, ముస్తాబాద్ ఎల్లారెడ్డి పేట, తంగాళపల్లి మండలాల్లో రైస్ మిల్లులకు ఇంచార్జి కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ,డిఆర్డిఓ శేషాద్రి , డిసిఎస్ఓ వసంత లక్ష్మి, డిఎం సివిల్ సప్లై రజిత, డిసిఓ రామకృష్ణ , డిఎంఓ మెప్మ రాజేశం , డిసిఎంఎస్ సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## కుల గణనతో అన్ని వర్గాలకు న్యాయం

**-సమగ్ర బిసి కులగణలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టోనీ**

తంగళ్ళపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో సమగ్ర కుల గనన సర్వే చేస్తున్న ఎన్యుమరెటర్ల తో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్ పాల్గొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఎలాంటి అపోహలకు తావు లేకుండా సర్వే జరుగుతుంది అని ప్రతిపక్షాల మాటలు నమ్మద్దు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో పూర్తిస్థాయిలో సర్వేలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దూరి తిరుపతి, రెడ్డి పరశురాములు,కొత్త రవీందర్, పయ్యావుల శ్రీకాంత్,బండి యోగి, వివేక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**
**- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఆకస్మిక తనిఖీ**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 12, ప్రభాతవార్త :

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నిబద్ధత, అంకిత భావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతుండగా, మంగళవారం కలెక్టర్ 17వార్డ్, 28వ వార్డ్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో భాగంగా తీసుకుంటున్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సమాచారం ఇవ్వడానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పలు గృహాల వాసులను వివరాలు అడిగి ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో తు.చ. తప్పక ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయా లన్నారు.సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వేపై ప్రజలకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపో హాలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమా చారం ఇవ్వాలని సూచించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని, అన్ని కుటుంబాల వివరాలు సేకరణ సమగ్రంగా సేకరణ చేయాలని ఎన్యుమరేటర్లను ఆదేశం చారు. సర్వేను అధికారులు తనిఖీ చేయాలని



సూచించారు. ప్రజలు సమాచారాన్ని అందించి సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. తనిఖీలో ఎన్యుమరేటర్లును, సూపర్వైజర్లు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ఫారాల నమోదును పరిశీలించారు. కోడ్‌లు స్పష్టంగా రాశారా, ఫార్మాట్‌లో ఉన్నాయా లేదా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా వ్రాయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన బిఆర్ఎస్ నేతలు


తంగళ్ళపల్లి,నవంబర్ 12 ప్రభాతవార్త..



వేములవాడ దైవ దర్శనానికి వెళ్తున్న మాజీ మంత్రి,సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ను తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,మాజీ సర్పంచులు మాట్ల మధు,కొయ్యడ రమేష్, అంకారపు రవీందర్,అడగట్ల భాస్కర్, నాయకులు కొత్త సంతోష్,క్యారం జగత్,తిరుపతి తదితర నాయకులు ఉన్నారు.

# సిపిఆర్‌పై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల పరిధిలోని కొత్తపల్లి. లింగన్నపేట గ్రామాలలో మంగళవారము సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదవశాత్తు గుండెపోటు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వైద్య సిబ్బంది సి పి ఆర్ విధానం పై అవగాహన కల్పించారు. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సిపిఆర్ విధానం పై ప్రత్యక్షంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి లతోపాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్ధాకలితో అలమటిస్తున్న జ్యోతిబాపూలే విద్యార్థులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండలంలోని రామకృష్ణకాలనీ మహాత్మా జ్యోతిబాబపూలే బాలు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారం రోజులుగా అర్ధాకలితో అలమటిస్తున్నారు. కడుపు నిండా తిండిలేక నీరసించిపోతున్నారు. వారం రోజుల నుంచి అన్నం నాసిరకంగా ఉంటుందని, ముద్దలు ముద్దలుగా ఉంటుందని, వాసన వస్తోందని పేర్కొంటున్నారు. తినలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది కడుపు నొప్పితో బాధపడుతూ ఆస్పత్రులకు వెళ్తున్నారని, కొందరికి వాంతులు, విరోచనాలు అవుతున్నాయని పేర్కొంటున్నారు. విషయం బయటకు తెలియకుండా అధికారులు చూస్తున్నారని విద్యార్థులు పేర్కొంటున్నారు. నాసిరకం భోజనం పెడుతున్నారని ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ప్రిన్సిపాల్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ భోజనం ఎలా తినాలని నిలదీశారు. మీ పిల్లలకు ఇలాగే పెడుతున్నారా అని ప్రశ్నించారు. సివిల్ సప్లయ్ అధికారులు నాసిరకం బియ్యం పంపుతున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

పెగడపల్లి- ప్రభాతవార్త :

మండలంలోని ఐత్‌పల్లి గ్రామంలో ఐకెపి అధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కే ంద్రాన్ని మంగళవారం డిఆర్‌డివో రఘువరన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తేమ పరిశీలించాలని, సీరియల్ నెంబరు పాటిస్తూ వరి ధాన్యం శుభ్రం చేసిన తర్వాతనే కాంట వేయాలని సూచించారు. కొనుగోలు కే ంద్రాలలో రికార్డులను పరిశీలించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

గంభీరావుపేట ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం శ్రీ గాధ గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి వర్ష హనుమాన్లు కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. హనుమాన్ల తండ్రి వర్ష నరసయ్య మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో కాలం గడుపుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

**కాంగ్రెస్ అబద్ధాలతో అధికారంలోకి**
**వడ్ల సంచులు ఎత్తమంటే సిఎం రేవంత్‌రెడ్డి**
**మహారాష్ట్రకు డబ్బుల సంచులు తరలింపు**
**ఇప్పటికే రైతుబంధు లేదు,రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదు**
**మూసీ నది ప్రక్షాళనకు లక్షల కోట్లు ఎక్కడివి**
**కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెబుతారు**
**సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అబద్దాలతో అధికారాల్లోకి వచ్చిన గ్రేస్ ప్రభుత్వం ఇప్పటికీ రైతుబంధు డబ్బులు వేయలేదని రుణమాఫీ పూర్తి చేయలేదని ఇచ్చిన ఆరు పథకాలలో ఒక్కటి అమలు కాలేదని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.కోరుట్ల,ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రైతు రుణమాఫీ రైతుబంధు రైతుల సమస్యలపై చేపట్టిన పాదయాత్రకు హరీష్ రావు హాజరై సంఘీభావం ప్రకటించారు.రైతు పాదయాత్ర ఉదయం కోరుట్ల నుండి బయలుదేరి మేడిపల్లి చల్‌గల్ ప్రాంతంలో హరీష్‌రావు చేరుకొని అక్కడి నుండి జగిత్యాల వరకు పాదయాత్రలో పాల్గొని కొత్త బస్టాండ్ కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ సిఎం రేవంత్‌రెడ్డి రైతులను అన్ని విధాలా మోసం చేస్తున్నాడని పేర్కొన్నారు.దేశానికి వెన్నుముక రైతన్నకు అండగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పాదయాత్ర చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు.రాష్ట్రంలో దొడ్డుసన్న రకాల వడ్లు కేంద్రాలలో కొనుగోలు చేయకపోవడంతో దళారులు క్వింటాళ్లకు 1800 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారని రైతులు వెయ్యి రూపాయల వరకు నష్టం జరుగుతుందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా నష్టపోవడం ఎంత వరకు సమంజసం ఉన్నారు.సన్నపోడ్లకు బోనసిస్తామని ఇంత వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మాటలు ఎక్కువ పనులు తక్కువ రైతుబంధు డబ్బులు రైతు రుణమాఫీ ఇంత వరకు రైతులకు అందజేయడం లేదని బాండ్ పేపర్ల రాయడం దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని చెప్పడం అబద్దాలతో అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు.రైతు రుణమాఫీ ఆగస్టు 15 దసరా దీపావళి మళ్లీ డిసెంబర్ 9న మాకు చేస్తాను అనడం సరికాదని అబద్దాలతో కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు.మాజీ సిఎం కెసిఆర్ 72 వేల ఎనిమిది వందల కోట్ల రూపాయలు రైతుబంధు ఇచ్చి రైతులను ఆదుకున్నాడని పేర్కొన్నారు.కరోనాలో ఎంత కష్టం వచ్చినా రైతులకు కెసిఆర్ రైతుబంధు డబ్బులు ఆపలేదని పేర్కొన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేవని రైతుబంధు వేయడం లేదని ఒక లక్ష యాభై వేల కోట్లతో మూసి సుందరీ కరోనాకు డబ్బులు ఎక్కడివని ఎద్దేవా చేశారు.బూతులు తిట్టడం తప్ప సిఎం రేవంత్‌రెడ్డి ఒక్క పని పూర్తిస్థాయిలో చేయలేదని పేర్కొన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తమన్నాడు.పించన్ 4 వేలు ఇస్తామన్నడు మహిళలకు డబ్బులు ఇస్తా ఇలా ఇలా అనేక అబద్దాలతో అదికారంలోకి వచ్చి ఇప్పుడు ఒక్కటి పూర్తిస్తాయిలో నెరవేర్చకపోవడం ఎంత వరకు సమంజసం అని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ,రూ.15 వేలు రైతుభరోసా 500 రూపాయలు బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో సిఎంగా ఉన్న కెసిఆర్ వడ్ల కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రాకుండా సమీక్ష సమావేశాలు నిర్వహించే వారని గుర్తు చేశారు.24 గంటలు ఉచిత విద్యుత్ రైతులకు అందజేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో బాండ్ పేపర్లు,పార్లమెంట్ ఎన్నికల్లో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రేవంత్ ప్రజల్ని మోసం చేశాడంటూ విమర్శించారు.రేవంత్‌రెడ్డినరి నమ్మి మిత్తిలకు డబ్బులు తీసుకువచ్చి కట్టిన రైతన్నలకు వడ్డీ పెరుగుతుంది రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ కాలేదని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా పోలీసులు,విద్యార్థులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.అన్ని వర్గాలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి ప్రజలకు ఏం చేయలేకపోయినా ఎమ్మెల్యేలను మాత్రం తూకంలో పెట్టి డబ్బులతో కొన్నాడని మండిపడ్డారు.జిల్లా అద్యక్షులు విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను యువకులను నిరుద్యోగులను విద్యార్థులను మోసం చేసిందని ఇందులో భాగంగానే కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల,జగిత్యాల ధర్మపురి చొప్పదండి వేములవాడ నియోజకవర్గాల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు,రైతులతో కోరుట్ల నుండి జగిత్యాల వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రుణమాఫీ రైతుబంధు ఇప్పటికీ చేయకపోవడం అడగకుండా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు మరిచిపోవడం సరికాదని రానున్న కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఏడిపించడం సరికాదని రైతులు కన్నీరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోతుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాదయాత్ర చేయడం రైతులు,నిరుద్యోగులు,విద్యార్థుల సమస్యల పోరాటం శుభపరిణామమని పేర్కొ న్నారు.చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అదికారులకు వచ్చినాడు.నుండి రైతుబంధు ఇవ్వలేదని రైతు రుణమాఫీ కొంత వరకే ఇచ్చారని పించన్లు 4 వేలు ఇస్తామని ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేయడం సరికాదని ప్రజలే సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు.కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి కమలాకర్ మాట్లాడుతూ గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేశామని ఇప్పుడు దళారులు రైతుల వద్ద నుండి 1800 కొనుగోలు చేస్తున్నారని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి తన ఇష్టం వచ్చిన రీతిలో బూతులు తిట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు ఎవరు ఇష్టం వచ్చిన రీతిలో హామీ ఇస్తున్నారని ఒక హామీ ఇప్పటికీ పూర్తి కాలేదని సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం డిల్లీ,ముంబాయి పర్యటనలు తెలంగాణ హామీలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని అబద్దాలు చెప్పడం సరికాదని పేర్కొన్నారు.మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ అబద్దాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని రైతులు నిరుద్యోగులు రోడ్లు ఎక్కుతున్నారని త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు.చల్మెడ లక్ష్మినరసింహారావు దేశపతి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు,ఎమ్మెల్యేలు,సిఎం రేవంత్‌రెడ్డి తలోరకం మనస్కో మాట మాట్లాడుతున్నారని ఇలా మాట్లాడడంతోనే రాష్ట్రంలో పథకాలు ఒక్కటి అమలు కాకపోవడం ఎంత వరకు సమంజసం ఉన్నారు.రైతులు బాగుంటూనే రాజ్యం బాగుంటుందని తెలంగాణలో అబద్దాల పరిపాలన నడుస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో రైతులు విద్యార్థులు మహిళలు ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని ఈ కాంగ్రెస్ పాలనలో అందరూ కంటనీరు పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రతి మినిస్టర్ హెలిక్యాప్టర్లతో తిరుగుతున్నారని ఖజానాలో డబ్బులు లేవంటూ వృధా ఖర్చు చేయడం సరికాదన్నారు.కార్నర్ మీటింగ్ అనంతరం జగిత్యాల కలెక్టరేట్‌లో కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్థిక సంఘం చైర్మన్ జి.రాజేష్‌గౌడ్,మేయర్ సునీల్‌రావు,మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు,బిఆర్ఎస్ నాయకులు నారదాసు లక్ష్మణరావు,తుల ఉమా హరిచరణ్‌రావు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.









# సంక్షేమ కార్యక్రమాల అమలు కోసమే సర్వే వివరాల సమర్పించడం

**-సందేహాలను నివృత్తికి హెల్ప్ డెస్క్**

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ప్రభాత వార్త:



రాబోయే రోజుల్లో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. యజమానికి ఇష్టమైతేనే వివిధ డాక్యుమెంట్ల వివరాలు సమర్పించాలన్నారు. సర్వేకు ప్రజలంతా సహకరిస్తున్నారని తెలిపారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశంలో నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. కరీంనగర్ నుంచి అయిదుగురు మాస్టర్ ట్రైనర్లు రాష్ట్ర స్థాయిలో సర్వేపై శిక్షణ పొందారని తెలిపారు. 2011 సర్వే ఆధారంగా జిల్లాలో 1958 ఎన్యుమరేటర్ బ్లాగ్స్ ఉన్నాయని అన్నారు. ఒక్కొక్క బ్లాగ్ లో 150 ఇండ్లు ఉంటాయన్నారు. జనాభా పెరిగినందున ప్రస్తుతం 730 కొత్త ఈవిలు గుర్తించామని, అందువల్ల ఈవిల సంఖ్య సుమారు 2700కు చేరిందన్నారు. 175 ఇండ్లకు ఒక ఈవిగా జాబితా తయారు చేశామన్నారు. సుమారు 3 లక్షలా 30 వేల ఇండ్లు సర్వే చేయబోతున్నట్లు తెలిపారు. ఒక్కో ఈవికి ఒక్కొక్క ఎన్యుమరేటర్ చొప్పున మొత్తం 2700 ఎన్యుమరైటర్లను కేటాయించినట్లు తెలిపారు. పది మంది ఈవీలకు ఒక సూపర్వైజర్ పనిచేస్తారని అన్నారు. వారిపైన మండల నోడల్ అధికారి ఇన్చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. అంగన్వాడి టీచర్లు, ప్రాథమిక పాఠశాల టీచర్లు, ఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు, జూనియర్ అసిస్టెంట్లు సహా ఇతర ఉద్యోగులు ఈ సర్వేలో ఎన్యుమరేటర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను గుర్తించి తొమ్మిదో తేదీ నుండి సర్వే చేస్తున్నట్లు చెప్పారు. 11వ తేదీ సాయంత్రం నాటికి 18 ఇండ్ల సర్వే అనగా సుమారు 60 వేల 400 ఇండ్లు పూర్తయ్యాయని అన్నారు. జిల్లాస్థాయిలో జిల్లా ప్లానింగ్, రెవిన్యూ, పంచాయతీ అధికారులు సర్వే విధులను కోఆర్డినేషన్ చేస్తున్నట్టు తెలిపారు. ఒక్కో ఎన్యుమరెటర్ రోజుకు 20 ఇండ్ల చొప్పున సర్వే చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం చేపట్టబోయే వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు కోసం ఈ సర్వే ఉపయోగపడుతుందనీ, ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్యుమ రేటర్లకు ఎలాంటి ఒరిజినల్, డూప్లికేట్ పత్రాలను ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అన్ని వివరాలు ఆప్షనల్ మాత్రమేనని, కుటుంబ యజమాని ఇవ్వాలనుకున్న వివరాలు మాత్రమే ఇవ్వవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులు అందుబాటులో లేకున్నా, డోర్ లాక్ ఉన్న యజమానికి వీలైన సమయంలో సర్వే వివరాలు సేకరించాలని ఎన్యుమరేటర్లకు సూచించినట్లు తెలిపారు. తప్పిపోయిన ఇండ్లను తప్పకుండా గుర్తించి వారి వివరాలు కూడా సేకరిస్తామని తెలిపారు. సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఒక కుటుంబంలో ఎంతమంది నివాసం ఉన్నా వారికి వేరువేరుగా ఫారాలు నింపుతారని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, ముఖ్య ప్రణాళిక అధికారి కొమురయ్య పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి...సర్వేకు అందరూ సహకరించాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టరేట్ లో క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి పొన్నం**

కరీంనగర్,ప్రభాత వార్త:

మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయం ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో తయారు చేసిన వంటకాలను మంత్రి పొన్నం ప్రభాకర్ రుచి చూశారు... ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేశామన్నారు.. మహిళా సంఘాలు ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్చలు జరుగుతున్నా యన్నారు.. మొదటి దశలో 600 బస్సులు ఐకేపి ద్వారా కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తున్నామన్నరు.. మహిళా సంఘాల ద్వారా చైతన్యం చేయడానికి, మహిళలు ఆర్థికంగా నిలవడానికి చాలా కార్యక్రమాలు ఉన్నాయన్నారు.. మహిళలు ఆర్థికంగా ఎదగితేనే ఆ కుటుంబం నిలబడుతుందన్నారు... చేనేత ద్వారా రాష్ట్రంలో అన్ని మహిళా సంఘాలకు చీరెలు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నమని తెలిపారు.. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి అనేక విధానాలు ఉన్నాయన్నారు.. సిరిసిల్ల లో యర్న్ బ్యాంక్ తీసుకురావడానికి విప్ ఆది శ్రీనివాస్,మంత్రి శ్రీధర్ బాబు కలిసి చేస్తున్నా మని చెప్పారు.. చనిపోయిన చేనేత కార్మికులకు నా నివాళులు అని అన్నారు.. సిరిసిల్ల చేనేత కి సంబంధించిన ముఖ్యులు రండి,సమస్యలు కలిసి అందరం కలిసి చర్చిద్దామన్నారు.. అధికారంలో ఉన్న ప్రజల దగ్గరకు వచ్చి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.. వికారాబాద్ లో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఉద్యోగి పబ్లిక్ ఒపినియన్ తీసుకోవడానికి అక్కడికి వెళ్లారన్నారు.. ఐఏఎస్ లకు రక్షణ లేదని నిన్న అన్నవారే ట్రోల్ చేస్తూ,రైతుల ఇష్యూ తీసుకువస్తున్నారనీ తెలిపారు.. కలెక్టర్ మీద దాడి జరిగిన ఊరు కొమ్మంటరా అని అడిగారు.. ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయ స్థానాలు ఉన్నాయన్నారు.. నిరసనలు తెలుపుకోవచ్చు కానీ ఇలా కాదన్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల మీద దాడి చేసింది ఎవరు అని అందరికీ తెలుసు,అవి మర్చిపోయారా అని అన్నారు.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ కూడా ఇబ్బంది



లేదన్నారు..85 వేల మంది ఎన్యుమరేటర్లు సమాచారం సేకరిస్తున్నారన్నారు.. బిఆర్ యస్,బీజేపీ ఉన్న దగ్గరే కులగణన పై ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారనీ ఆరోపించారు.. .మనిషి అనారోగ్యానికి గురైనప్పుడు ఎక్స్ రే ఎలా ఉపయోగపడుతుందో,ఈ సర్వే ద్వారా భవిష్యత్ లో సామాజిక రుగ్మతలు తొలగుతా యన్నారు.. విది నిర్వహణ లో ఉన్న వారిని ఇబ్బంది పెడితే చర్యలు ఉంటాయన్నారు.. రాజకీయ కుట్రదారులు ఆటంకం కలిగిస్తే చర్యలు ఉంటాయనీ స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బీజేపీ , బి ఆర్ ఎస్ డిల్లీలో దోస్తీ,గల్లీలో కుస్తీ లాగ వ్యవహరిస్తున్నారనీ విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ , మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి,ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేష్ , జిల్లా మహిళా సమీకృత అధికారి,జిల్లా అధికారులుప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

# గ్రూప్3 పరీక్ష ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

కరీంనగర్, ప్రభాత వార్త:

ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించబోయే గ్రూప్3 పరీక్షల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆధునికరించిన సమావేశ మందిరాన్ని గ్రూప్3 పరీక్షలకు స్ట్రాంగ్ రూమ్ గా మార్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మీటింగ్ హాల్ ను సందర్శించిన కలెక్టర్ పోలీసులు, అధికారులను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.



# ఆర్విన్ ట్రీ స్కూల్ లో ఫ్యాన్సీ డ్రెస్ షో

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:




బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా కరీంనగర్ ఆర్విన్ ట్రీ పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకమైన వివిధ వేశాలంకరణ ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. చిన్నారులు వివిధ రకాల వృత్తులు, న్యూస్ పేపర్, మ్యాగీ, రక్తదానం, సోలార్ సిస్టమ్, ఏటీఏం, పూజారి, ఎయిర్ హోస్టెస్, తాంతీయా తోపే, మహాత్మా గాంధీ, చాచా నెహ్రూ మొదలైన పాత్రలుగా మారి, వివరించారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు పాల్గొని మాట్లాడుతూచిన్నారులు వారి ,వారి పాత్రల్లో లీనమైపోవడం, వారి పాత్రలకు తగ్గట్టుగా హావ,భావాలను వెలువరించడం అనేది గొప్ప నైపుణ్యం అని వెల్లడించారు. వైస్ ప్రిన్సిపాల్, కో ఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



# విద్యార్థుల సృజనాత్మకకు పట్టం కట్టిన అల్ఫోర్స్

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:



విద్యార్థులు ప్రాథమిక దశ నుండి సృజనాత్మకతతో పాటు ఆలోచన విధానాన్ని పెంపొదించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు..మంగళవారం కొత్తపెల్లి లోని ఆల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ కిడోస్ న్యాక్ నుఅట్టహాసంగా విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ఆయన ప్రారంభించారు. అంతకుముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి వివిధ స్టాల్స్ నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందించాలని, సృజనాత్మకతను పెంపొందించే అవసరం ఎంతగానో ఉందని చెప్పారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా ఎన్నో విషయాలను నేర్పాల్సిన అవసరం ఉంటుందన్నారు.. విషయాలను ఆలోచింపచేసే విధంగా బోధించినట్లయితే విద్యార్థులకు ఎప్పుడు కూడా గుర్తుంటాయని తెలిపారు.. పరీక్ష విధానంలో చాలా సులభంగా జవాబులు రాయచ్చని తెలిపారు..విద్యార్థులకు వినోదాత్మకంగా విద్యను అందించడం లక్ష్యంగా పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో దాగి ఉన్నటువంటి నైపుణ్యాన్ని వెలికి తీయడంలో సఫలీకృతులమవుతున్నామని చెప్పారు.అహర్నిషలు కృషి చేస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డికి, ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులు శుభాభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని 3,4,5 తరగతి విద్యార్థులు ఆలోచింపచేసే విధంగా ఆకర్షణీయంగా వివిధ రకాల ఆలోచనలతో సమాజ హితంగా చేస్తున్నటువంటి వివిధ కార్యక్రమాలను సమాజంలో ప్రభావితం చేసే పలు అంశాలను చాలా ప్రశంసనీయంగా వర్ణించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

# రతన్ టాటా సేవలు చిరస్మరణీయం

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:



రతన్ టాటా అసాధారణ సేవలను గౌరవిస్తూ, పరిశ్రమ, సేవా కార్యక్రమాలు, దేశ నిర్మాణానికి ఆయన చూపిన అంకితభావాన్ని కీర్తిస్తూ, కరీంనగర్ అద్విత ఇంటర్నేషనల్ పాఠశాల ప్రత్యేక అసెంబ్లీనీ మంగళవారం నిర్వహించింది. విద్యార్థులు ఆత్మీయతతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో, రతన్ టాటా జీవితంలోని ముఖ్య ఘట్టాలను ప్రతిబింబించే ఆకర్షణీయ పోస్టర్ ప్రదర్శన, ఆసక్తికరమైన నాటకాలతో పాటు, ఆయన జీవితంలోని ప్రధాన సంఘటనలను చూపించే "బయోగ్రఫీ వాక్" వంటి కార్యక్రమాలు నిర్వహించారు.. ప్రతి అంశం ఆయన ప్రగాఢ తత్వాన్ని, నిజాయతీని, దయను ప్రతిబింబిస్తూ విద్యార్థులు, అధ్యాపకులపై శ్రద్ధతో కూడిన ప్రభావాన్ని చూపింది. మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సౌగాని, రతన్ టాటా వ్యక్తిత్వం పట్ల తన అభిమానాన్ని వ్యక్తపరచారు. ఆయన వినయం, సేవాపరమైన నాయకత్వం యువ నాయకులకు ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. విద్యార్థులు కూడా ఈ విలువలను అలవర్చుకుని సమాజానికి విలువైన సేవ చేయాలని ఆయన ప్రోత్సహించారు.

## కలెక్టర్‌పై దాడిని ఖండిస్తూ.. హుజురాబాద్, జమ్మికుంట రెవెన్యూ అధికారుల నిరసనలు

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం పోరాడే ప్రతి పౌరుడు.. తన విధుల పట్ల బాధ్యతాయుతంగా నడుచుకోవాలన్న పరిజ్ఞానాన్ని అలవరుచుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగులైన కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఉద్యోగుల విధులకు ఆటంకం కల్గిస్తే.. చట్టరిత్యా నేరమన్న విషయాన్ని తెలుసుకోవల్సిన కనీస పరిజ్ఞానం ప్రతి పౌరునిలో ఉండాలి, పాలక ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం శాశ్వతం అన్న విషయం తెలుసుకోవాలి. ఆ విషయాలన్నింటిని విస్మరించి, భూ సేకరణ విషయంలో ప్రజలతో చర్చించడానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్‌పై అక్కడి ప్రాంతవాసులు ఒక్కసారిగా మెరుపుదాడి చేయడం, ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే అంటూ మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ తహసిల్దార్ కనకయ్య, జమ్మికుంట తహసిల్దార్ రమేష్‌బాబు, రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి, కలెక్టర్‌పై దాడిని ముక్తకంఠంతో ఖండించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు విషయంలో ఆ గ్రామంలో భూ సేకరణలో తలెత్తిన వివాదాలను



జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్‌ల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలు వారి సమస్యలు పరిష్కారించుకోవాలే తప్ప, చట్టాన్ని చేతిలోకి తీసుకుని, అధికారులపై దాడి చేసి, వాహనాలను ధ్వంసం చేయడం పట్ల రెవెన్యూ అధికారులు రమేష్‌బాబు, కనకయ్యలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శంకర్, శేఖర్, రంజీత్‌రెడ్డి, భాస్కర్, రాజ్‌కిరణ్‌లతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్త నాడే చెప్పింది.. నేడు అది నిజమైంది

## జమ్మికుంట మార్కెట్ ఛైర్మన్ స్వప్నను అబినందించిన మంత్రి పొన్నం..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీకి పాలకవర్గం రెండు సంవత్సరాలుగా లేకపోవడంతో, ఈ ప్రాంత రైతాంగానికి అనేక విధాలుగా నష్టం జరుగుతుందన్న విషయాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుల దృష్టికి తీసుకెళ్లి, తనదైన ప్రణవ్ మార్క్‌తో జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్ మార్కెట్ కమిటీల పాలకవర్గాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ విషయాన్ని.. వార్త దినపత్రిక నాడే చెప్పింది.. నేడు అది నిజమైంది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పుల్లూరి స్వప్న సదానందం, వైస్ ఛైర్మన్‌గా ఎర్రం సతీష్‌రెడ్డిలతో పాటు మరో 16మంది డైరెక్టర్లను నియమిస్తూ సోమవారం రాత్రి ప్రభుత్వం అధికారికంగా కమిటీ జాబితాను విడుదల చేసింది. డైరెక్టర్లుగా కామిడి శ్రీపతి రెడ్డి, నల్లగొని సతీష్, మాదాసి సునీల్, నాయినేని రాజేశ్వర్‌రావు, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఎగ్గటి సదానందం, మనుపాటి సురేష్, గడ్డం దీక్షిత్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, యండి రషీద్ పాషా, కందాల తిరుపతి, దొడ్డె శ్యాం కుమార్, ధర్మారం సింగిల్ విండో ఛైర్మన్, జిల్లా మార్కెటింగ్ అదికారి, హుజురాబాద్ వ్యవసాయ సంచాలకులు, జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్‌లను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం విడుదల చేయగా, మంగళవారం జిల్లా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు ఒడితల



ప్రణవ్‌లు నూతనంగా నియమించబడిన స్వప్న, సతీష్‌రెడ్డిలతో పాటు మార్కెట్ డైరెక్టర్‌లను ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించే అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వ మద్దతు ధరలకు కొనుగోలు చేసి, రైతులను అన్ని విధాల ఆదుకుంటామని, ఇది రైతు ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పండిన చివరి వడ్ల గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొత్త పాలకవర్గం రైతులతో, హామాలీలతో, వ్యాపారులతో, సమన్వయంగా మసులుకుంటూ, రైతుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి అట్రాసిటి కార్పోరేషన్ ఛైర్మన్ తిప్పారపు సంపత్, కా ంగ్రెస్ నాయకులు దేశిని కోటి, మాజీ ఎంపిపి మాట్ల రమేష్, సుంకరి రమేష్, లతో పాటు పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి సంబందించిన హుజురాబాద్, కమలాపూర్ మండలాలకు సంబంధించిన పాలకవర్గాలు వెలువడవల్సి ఉంది.

# సర్కారు ఆసుపత్రిపై.. తల్లులకు నమ్మకం కుదిరింది

## ఒకే రోజు 12మందికి పురుడు పోసిన వైద్యులు

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

నాడు సర్కారు ఆసుపత్రి అంటేనే.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న పట్టణ, గ్రామీణ ప్రజలు నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్స, సౌకర్యాలు కల్పిసు ండడంతో, డెలివరీ కోసం మహిళలు సర్కారు దవాఖానపై మరింత నమ్మకంతో, ముందుకు వస్తున్న సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో చోటు చేసుకుంది. సోమవారం ఉదయం 6గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు ఒకే రోజు ఆసుపత్రిలో 12మంది మహిళలకు ఆసుపత్రి వైద్యులు డెలివరీ చేయడంతో ప్రజా ప్రతినిధులు, అధికారులు వైద్య సిబ్బందిని అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ రాజేందర్‌రెడ్డి, అనసిస్టు సుధాకర్‌రావు, గెనకాలజిస్టులను టేకమట్ల మండల తహసిల్దార్ సుధాకర్ అభినందించారు. డెలివరి అయిన 12మంది మహిళలకు మంగళవారం ఆసుపత్రిలో చిన్నారులకు సురక్షిత పడకలను 12మందికి అందజేసారు. ఒకే రోజు డెలివరి అయిన 12మంది మహిళల వివరాలను ఆసుపత్రి సూపరిండెంట్ రాజేందర్‌రెడ్డి వెల్లడించారు. పావని-చెల్పూర్, జి శిల్ప-రత్నగిరి, ఈ సౌజన్య-హుజురాబాద్, బి స్వప్న-హుజురాబాద్, జి ప్రవళిక-ఎల్కతుర్తి, ఎ శిరీష-బొమ్మకల్, యం శ్రీజ-జమ్మికుంట, బి ఉమా-కొత్తపల్లి, కె అనూష-మల్యాల, ఈ అనూష-అబాది జమ్మికుంట, ఓస్కుల నవీన-కమలాపూర్, ఎస్ దేవిక-ఇప్పలపల్లి, టేకుమట్ల మండలం ప్రాంతాలకు చెందిన 12మంది మహిళలు వైద్యులు, వైద్య సిబ్బంది ఒకేరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడుపోసారు. ఆసుపత్రి వైద్యుల పనితీరును హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒడితల ప్రణవ్, తిప్పారపు సంపత్, ప్రభుత్వ అధికారులు అభినందించారు.






## సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను టార్గెట్ పేరుతో వేధించడం సరికాదు

## సర్వే గడువు పొడగించండి :తపస్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులను టార్గెట్ల పేరుతో ఒత్తిడికి గురిచేయవద్దని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అద్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాదరావులు కోరారు.ఈ మేరకు మంగళవారం అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు గౌతంరెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ప్రాథమిక తరగతుల బోదనగాడిలో పెడుదామని అనుకున్న ఉపాధ్యాయులకు సర్వేపేరుతో విధులు కేటాయించి,ఒక్కపూట మాత్రమే పాఠశాలలు నడపడం వల్ల అటు తల్లిదండ్రుల నుండి ఒత్తిడి ఎదుర్కొంటున్నామని,మరొకవైపు ఉపాధ్యాయుల మెడపై కత్తిపెట్టి,టార్గెట్‌లు విధిస్తూ,రోజుకు 20 నుండి 25 కుటుంబాల సర్వే చేయాలని ఒత్తిడి చేయడం,సెలవులు పెట్టొద్దని వేదింపులకు గురిచేయడం తగదని టిపిటిఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు.ఒక్కొక్క ఉపాధ్యాయుడు పగటిపూట సుమారు 4 గంటలు సర్వేచేస్తే 10 నుండి 12 వరకు చేసే అవకాశం ఉంది.అలాంటప్పుడు 20 నుండి 25 టార్గెట్ పెట్టడమంటే ఉపాధ్యాయులను తీవ్రమైన ఒత్తిడిలోకి నెట్టడమే అవుతుందని దీని వల్ల రవాణా సదుపాయం సరిగ్గా లేని గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న లేడి టీచర్స్ చాలా అవస్తలు పడాల్సి వస్తుంది.కావున ఉన్నతాధికారులు ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడం కాకుండా అవసరమైతే సర్వే గడువును పొడిగించాలని టిపిటిఎఫ్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

*ధర్మపురి,ప్రభాతవార్త :*

రైతుల లబ్ది చేకూర్చడానికి ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలంలోని నక్కలపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరో కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతుధర లభిస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుముల లావణ్య,వైస్ ఛైర్మన్ నర్సింహులు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి

- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్
- కార్మికుల ఆరోగ్యానికే వైద్య శిబిరం

పెద్దపల్లి ప్రభాతవార్త :
మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని వారి ఆరోగ్యం కోసమే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. మంగళ వారం మున్సిపల్ కార్యాలయంలో మెడి కవర్ హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ వెంకటేష్ ప్రారంభించి మాట్లాడుతూ ఉదయాన్నే లేచి సాయంత్రం వరకు మున్సిపల్ కార్మికులు రోడ్ల వెంబడి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్య భూమిక పోషిస్తున్న సందర్భంలో వారి ఆరోగ్యం కోసం తమవంతుగా మెడి కవర్ హాస్పిటల్ వారిచే క్యాంపు ఏర్పాటు చేశామన్నారు . కార్మికులకు అన్ని రకాల రక్త పరీక్షలు,ఈసీజీ , టుడి ఈకో , గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహించామన్నారు మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి సిబ్బందికి మున్సిపల్ కమిష నర్ ఆకుల వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్,




ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ , డాక్టర్ దీక్షిత్, టెక్నీషియన్ బాలు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి తరలించాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు

ఓదెల, ప్రభాతవార్త :
ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్, ఐకెపి ద్వారా కొనుగోలు చేసే కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లా డుతూ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటి కప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు అంతకుముందు ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్ వేణు కు ఆలయ ఈవో బి సదయ్య శాలువాతో



సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్నారు అనంతరం తహసిల్దార్ కార్యాలయం లోని రికార్డును పరిశీలించినారు ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, తహశీల్దార్ బి యాకన్న సిఐ అంజిరెడ్డి సంబంధిత అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆదర్శ పాఠశాల లో మంగళవారంవిద్యార్థులకు స్థానిక ఎస్ఐ వెంకటేష్ సైబర్ నేరాల పట్ల అవగాహనా కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్బాయిలు డ్రగ్స్ జోలికి వెళ్ళద్దు అని ఒకవేళ వారికి డ్రగ్స్ గురించి ఏమైనా సమాచారం తెలిసిన 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి సూచించారు. షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రతఆన్లైన్ మోసాలపై ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా . ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్ ,ప్రిన్సిపాల్ సత్యనారాయణ,మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి

సుల్తానాబాద్ ప్రభాతవార్త :



బాసర ఐఐటిలో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని పరామర్శకు వెళితే విద్యార్థినికి న్యాయం చేయకుండా, న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులను అక్కడున్నా యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని, సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాజు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సంద ర్భంగా హ్యాపీ విపి నాయకులు మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రాణాలు వారానికి ఒకటి పోయినా కనీసం పట్టించుకోకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రభుత్వం. బాసర ట్రిపుల్ ఐటీ లో జరుగుతున్న ఆత్మహ త్యలకు ప్రభుత్వమే బాధ్యతవహించి, విద్యార్థిని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో రా నూరి ప్రవీణ్ ,బండి రాజ్ కుమార్ వినయ్, మెరుగు సిద్ధార్థ, గణేష్, ఆశిష్,సంజయ్, వంశీ సాయి, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు

# స్పందనలో అలరించిన బాలోత్సవ్ వేడుకలు

- వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన మోడల్ స్కూల్లో 2వ బాలోత్సవ్ పోటీలు అలరించాయి. మంగళవారం ఈ బాలోత్సవ్ పోటీలను పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీల్లో విద్యార్థినీ, విద్యార్థులకు డ్రాయింగ్, ఫ్యాన్సీ డ్రెస్, వ్యాస రచన, కథ రచన, నాటికలు, ఫోక్ డ్యాన్స్, సోలో, గ్రూప్ విభాగాల్లో వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతోనే ఈ బాలోత్సవ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనిత, సునీత, సుహాసిని, అమల, సుధారాణి, మాధవి, ధనుంజయ్, షారూక్ తదితరులున్నారు. కాగా మొదటి రోజు పోటీల్లో విజేతలకు అనంతరం బహుమతులు ప్రదానం చేశారు.

# వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.
పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అబ్బ రమేష్, జనరల్ సెక్రటరీ దేవీ లక్ష్మినర్సయ్య, కోశాధికారి మ్యాజిక్ రాజాతోపాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ I ఏరియాను సందర్శించిన మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమెట్ ఛేంజ్ డైరెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త.
సింగరేణి ఆర్జీ 1 ఏరియాను కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమెట్ ఛేంజ్ డైరెక్టర్, సైంటిస్ట్-ఎఫ్ కత్తుల తరుణ్ మంగళవారం సందర్శించారు. ఆర్జీ 1 ఏరియాకు వచ్చిన మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమెట్ ఛేంజ్ డైరెక్టర్, సైంటిస్ట్-ఎఫ్ కత్తుల తరుణ్‌కు ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్, కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట జిఎం బి.సైదులు పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 ఏరియాకు సంబంధించి నూతన ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కండిషన్స్, మైన్ క్లోజర్ యాక్టివిటీస్ సంబంధించి పరిశీలించారు పర్యావరణ పరిరక్షణ, సంరక్షణలో భాగంగా ప్రతి ఆరు ఎలలకు ఒక్కసారి చేసే తనిఖీల్లో భాగంగా ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. మేడిపల్లి ప్రభావిత గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. అనంతరం మేడిపల్లి, లింగాపూర్ గ్రామంలో రోడ్ల నిర్మాణం, సోలార్ లైట్లను పరిశీలించారు. ఎంఎసిపిని వ్యూపాయింట్ ద్వారా సందర్శించారు. ప్రాజెక్ట్ రాక్టివాల్, క్వారీ ఏరియా, పెన్సింగ్ నిర్మాణం, డ్రైన్స్, ప్లాంటేషన్‌లను పరిశీలించారు. అనంతరం తిలక్ నగర్ స్కిల్ డెవలప్‌మెంట సెంటర్‌ను సందర్శించారు. తదనంతరం ఎన్విరాన్‌మెంట క్లియరెన్స్ కండిషన్, మైన్ క్లోజర్ యాక్టివిటీస్‌కు సంబంధించి జిఎం కార్యాలయంలో అధికారులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిఎం డి.లలిత్ కుమార్, కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ జిఎం బి.సైదులు, ఏజంట్ రమేష్, ఎన్విరాన్‌మెంట్ అధికారులు కార్పొరేట్ రవి కిరణ్, సిహెచ్.శ్రీనివాస్, ఏరియా ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఫారెస్ట్ అధికారి కర్ణ, మేనేజర్ మల్లికార్జున్ యాదవ్ తదితరులున్నారు.




# మెట్‌పల్లి డీఎస్పీగా రాములు బాధ్యతలు స్వీకరణ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి డీఎస్పీగా ఏ. రాములు మంగళవారం పట్టణంలోని డివిజన్ పోలీసు కార్యాలయంలో పదవీ బాధ్య తలు స్వీకరించారు. ఇదివరకు మెట్ పల్లి డీఎస్పీగా ఉన్న ఉమామ హేశ్వరరావు హైద రాబాద్ కు బదిలీ కాగా.. ఆయన స్థానంలో రాము లును నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేసారు. డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల మండలంలో ముత్యంపేట, కొండగట్టు, మల్యాల, రామన్నపేట గ్రామాలలో ఐకెపి ఫాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలతోపాటు వ్యవసాయమార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు, ఇప్పటివరకు జరిపిన తూకం, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను తెలుసుకున్నారు, అంతేకాకుండా రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమశాతాన్ని కూడా పరిశీలించారు, కొనుగోలను త్వరితగతిన చేపట్టాలని ఈ



సందర్భంగా కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు, మల్యాల మండల నయాబ్ తహసిల్దార్ నీతు, గిర్ధవార్ తిరుపతి పాల్గొన్నారు




# నాణ్యమైన వైద్య సేవలను అందించాలి

..ప్రసవాల సంఖ్యను పెంచాలి

..జిల్లా వైద్యాధికారి వెంకటరమణ



**చొప్పదండి ప్రభాతవార్త** నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ సూచించారు ఈ మేరకు మంగళవారం చొప్పదండి పట్టణంలోని ఆసుపత్రిని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ప్రసవాలను చేయలేదని అన్నారు ఇప్పటినుండి ప్రసవాలను చేస్తున్నారని ప్రజలు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు ప్రసవాలను పెంచాలని మంచి వైద్యం అందించాలని సూచించారు కరీంనగర్ లాంటి ఆసుపత్రులకు వెళ్లకుండా చొప్పదండిలోనే వైద్య సేవలను పొందవచ్చు అని అన్నారు చొప్పదండి వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ పమేలసపతి కూడా చొప్పదండి వైద్యులు సిబ్బంది అందించిన సేవలను గుర్తించి సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీర్తన సిహెచ్ఓ వెంకటస్వామి పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# మండల విద్యాధికారిణి సన్మానించిన ట్రస్మా నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండల విద్యాధికారి డి శ్రీనివాస్ ను మండల ట్రస్మ నాయకులు ఘనంగా సన్మానించారు ఈ మేరకు మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో మండల విద్యాధికారిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి శ్రీనివాస్ మాట్లాడుతూ మంచి ఫలితాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కునమల దేవానంద్ ఉపాధ్యక్షులు తమ్మాడి కనకరాజు కరస్పాండెంట్లు కడారి రవికుమార్ నాగోతు వినోద్ కుమార్ నాగరాజు సిరిపురం శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

మల్యాల/ప్రభాతవార్త



రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని విక్రయించి మద్దతు ధర పొందాలని మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, మంగళవారం మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని, వరి ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో యార్డు పరిధిలో రైతులకు నాణ్యమైన సేవలతో పాటు అభివృద్ధికి పాటుపడతామన్నారు, సమావేశంలో వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, డైరెక్టర్లు జలంధర్ స్వామి రెడ్డి పాతిరెడ్డి మారుతి శేఖర్ రెడ్డి లింగయ్య సాగర్ మల్లేశం రాయమల్లు మార్కెట్ కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ వరలక్ష్మి సూపర్వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు

# సర్వేస్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

**– టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** సర్ఫేస్‌లో ఖాళీగా ఉన్న జనరల్ మజ్దూర్, టెక్నిషియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత పది నెలల క్రితం మంజూరు అయిన సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టుల్లో మెడికల్ కోటా 22 పోస్టులను నింపడం లేదని, దీనికి కారణాలు అడిగితే మెడికల్ కోటాలో అర్హత కలిగిన ఉద్యోగులు లేరని సమాధానం ఇస్తున్నారని, ఒక వేళ అర్హత కలిగిన కార్మికులు లేకపోతే జనరల్ కోటా కార్మికులతో ఆ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఓసిపి 3 సిహెచ్‌పి పంప్ సెక్షన్ వర్క్‌షాప్, సివిల్ డిపార్ట్‌మెంట్‌లో మ్యాన్ పవర్ కొరత తీవ్రంగా ఉందని, వెంటనే మంజూరైన జనరల్ మజ్దూర పోస్టులను జనరల్ కోటాగా మార్చి భర్తీ చేయాలని, అదే రకంగా టెక్నిషియన్ కార్మికులు ముఖ్యంగా ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ కార్మికుల కొరత తీవ్రంగా ఉన్న దృష్ట్యా ఆ ఖాళీలను డిప్యూటేషన్లతో కాకుండా పర్మినెంట్‌గా కార్మికులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.

# వికారాబాద్ ఘటనలో నిందితులకు కఠిన శిక్ష విధించాలి

- రెవెన్యూ సిబ్బందికి ఆత్మ స్థైరం కల్పించేలా చర్యలు
- ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్
- వికారాబాద్ ఘటనపై నిరసన కార్యక్రమం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికారులపై దాడులు చేయడం, ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ, పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతికంగా దాడులకు దిగడం దుర్మార్గమని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్ అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైరం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్‌పై జరిగిన దాడికి నిరసనగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ డి.వేణు, రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ట్రెస్సా అసోసియేట్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ కూడా మాట్లాడారు. భవిష్యత్‌లో భూసేకరణ కోసం వెళ్లే రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలని కోరారు. తదనంతరం ట్రెస్సా జిల్లా కమిటీ తరుపున రెవెన్యూ సిబ్బంది డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ట్రెస్సా అధ్యక్షులు వకీల్, పెద్దపల్లి జనరల్ సెక్రటరీ మహేష్, పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

..ఎక్సైజ్ ఎస్సై విజయ భాస్కర్



**చొప్పదండి ప్రభాతవార్త** నేటి యువతీ యువకులు మత్తుపదార్థాలకు బానిసలుగా కావద్దని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు నేటి యువత ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడపాలని మత్తు పదార్థాలకు బానిసలు అయితే వారి జీవితం నాశనం అవుతుందని అన్నారు మానసికంగా శారీరకంగా ఆర్థికంగా సామాజికంగా ఇబ్బందులు ఎదురవుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సూచించిన మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది ఎక్సైజ్ సిబ్బంది మాదాడి ప్రశాంత్ అనిల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు అనంతరం మత్తు పదార్థాల నివారణ కోసం క్లబ్బును ఏర్పాటు చేశారు

# విద్యుత్ సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలి

**– టిజిఎన్‌పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఏవైనా విద్యుత్ సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912కు సమాచారం అందించాలని టిజిఎన్‌పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం అన్నారు. పెద్దపల్లి మండలం పాలితం గ్రామంలో మంగళవారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శనం వినియోగదారులతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ పరంగా ఏ సమస్యలున్న తెలియజేస్తే ఏ సమయంలోనైనా వచ్చి విద్యుత్ సిబ్బంది పరిష్కరిస్తారని తెలిపారు. రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు, ఫ్యూజులు, స్టార్టర్ బాక్స్‌లు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మోటార్‌లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచె ఏర్పాటు చేయవద్దని సూచించారు. తద్వారా రైతులు పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ దాసరి తిరుపతి, ఇంజనీర్ టెక్నికల్ బి.రవి, ఏఈ రవి చందర్, సెక్షన్ సిబ్బంది, రైతులున్నారు.

# సమగ్ర సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.



సమాజంలో అసమానతలను తొలగించి ప్రజలందరికీ సమ న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించిందని తెలిపారు. ప్రజలు ఎన్యూమరేటర్స్‌కు స్వచ్ఛందంగా సమాచారాన్ని అందించాలని పేర్కొన్నారు. 150 ఇళ్లకు ఒక ఎన్యూమరేటర్ చొప్పున 85వేల మంది సిబ్బంది ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్‌గా నిలిచేలా సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో విద్య, ఉపాధి, రాజకీయ, ఉద్యోగ తదితర అంశాలకు సంబంధించిన రిజర్వేషన్ అమలు చేయడానికి ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. దేశంలో బిసి ప్రధానిగా చెప్పుకునే నరేంద్ర మోడీ కూడా సర్వే చేసే సాహసం చేయలేకపోయారని పేర్కొన్నారు. ఎప్పుడు చాలా సంవత్సరాల క్రితం చేసిన కులగణన తప్ప ఇప్పటి వరకు ఎవరూ నిర్వహించలేదని, ప్రజా ప్రభుత్వంలో కుల గణనను చేసి అందరికీ సమ న్యాయం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు లభిస్తాయని అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చిన సందర్భంలో అనేక మంది ఇచ్చిన సలహాలు, సూచనల ప్రకారం కుల గణన నిర్వహిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణలో నిర్వహిస్తున్న సర్వేను అభినందించారని తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో కుల గణన బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ఒక బిసి బిడ్డగా నాకు మాట్లాడే అవకాశం వచ్చిందని గుర్తు చేశారు. ప్రజలందరూ ఎలాంటి అపోహలకు గురికాకుండా సర్వేకు వచ్చిన అధికారులకు స్వచ్ఛందంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు బొజ్జ మల్లేశం, నేతికుంట జలపతి, సంతపురి బాలు, ధర్మపురి శ్రీనివాస్, ఇందూరి మదు తదితరులున్నారు.




ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం

చందుర్తి, నవంబర్ 12 ప్రభాతవార్త



ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిన సనుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ ను కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో (టీ ఎస్ మెస్మ) తెలంగాణ స్టేట్ మైనారిటి ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ అద్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా విద్యవ్యాప్తికి విశేష సేవలు అందించిన దివంగత నేత భారత దేశ తోలి విద్యాశాక మంత్రి మోలాన అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో మంగళవారం ముఖ్య అథితిగా పాల్గొన్న మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ముఖేష్ సన్మానం అందుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అద్యక్షులు మీసాల మల్లిక్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వంగ మహేదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.

వరికి బదులు రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా ఏరువాక కో ఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆరుతడి పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే నువ్వులు, మొక్క జొన్న, వేరుశనగ, శనగ, కుసుమ, పొద్దు తిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. అనంతరం పంటల యాజమాన్య పద్ధతులను వివరించారు. పలువురు శాస్త్రవేత్తలు పంటలో చీడ పీడల నివారణలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి కోతల అనంతరం వ్యర్థాలను తగలబెట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దుర్గరాజు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు యోగేశ్వర్, ప్రవీణ్, రమ్య రావేప్, రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో సింగల్ విండో డైరెక్టర్ హఠాన్మరణం

**- గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు, సింగల్ విండో డైరెక్టర్ గుండె నొప్పితో కుప్పకూలిపోయి మృతి చెందిన సంఘటన కొనరావుపేట మండలం శివంగలపల్లె గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శివంగలపల్లి గ్రామానికి చెందిన ఉప్పల బాల్ రెడ్డి (60) స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్‌గా రైతులకు సేవలు అందిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం గ్రామంలోని కొనుగోలు కేంద్రంలోని ధాన్యం తరలింపు పరిశీలించి, అక్కడే పోసిన తన ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కవర్లను తొలగిస్తుండగా, ఒక్కసారిగా గుండెలో నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన రైతులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. బాల్ రెడ్డి మృతి పట్ల సింగల్ విండో పాలక వర్గం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. మృతునికి భార్య భూమవ్వ, ఇద్దరు కుమారులు శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ కోరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.

ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చులకై సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న కొనరావుపేట మండలంలోని జై సేవా లాల్ నిమ్మపల్లి ఊరు తండాకు చెందిన ఇస్లావత్ చాంగికి 34వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ రాజు ఆధ్వర్యంలో ఇస్లావత్ చాంగికి ఈ చెక్కును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వాల్యా నాయక్, రవి, బావుసింగ్, రాజు, చంద్రు, సంతోష్, వసంరామ్, రామ్ రెడ్డి, కిషన్, తరంగి, జబ్బార్ తదితరులున్నారు.

## గత పదేళ్లలో మీరు చేసిన పాపాలతోనే ప్రజలు మిమ్మల్ని గద్దె దింపారు

**- రాజన్న ఆలయానికి 100 కోట్లు ఇవ్వకుండా మోసం చేసిన గత ప్రభుత్వం**

**- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో మీరు చేసిన పాపాల వల్లనే ప్రజలు మిమ్మల్ని గద్దె దించారని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ రాజన్న సందర్శన అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడిన మాటలపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ మేరకు వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజన్నను దర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు పెద్దపెద్ద మాటలు మాట్లాడారని, దర్శనానికి వచ్చి వాళ్ల మామ కెసిఆర్ రాజన్నకు ఏటా 100 కోట్లు ఇయ్యకుండా మోసం చేసినందుకు రాజన్నను క్షమించమని అడుగుతారనుకున్నామని తెలిపారు. రాజన్న తంతేలా మీద ఏటా 100 కోట్లు ఇస్తామని కెసిఆర్ మోసం చేశారని, మేము హామీ కూడా ఇవ్వకుండానే గత బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న ఆలయానికి 50 కోట్లు కేటాయించిందని అన్నారు. సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇస్తేనే మీ మామ ముఖ్యమంత్రి అయ్యాడన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. సబ్బండ వర్గాల వారు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే కేవలం మీ కుటుంబంలో ఉన్న నలుగురు మాత్రమే పదవులు అనుభవించారని అన్నారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని మీ మామ అప్పుల కుప్పగా మార్చారని, అసలు మీ పరిపాలన కాలంలో ఎప్పుడైనా ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. రాజన్న ఆలయానికి వంద కోటుల ఇస్తానని మాట తప్పి మీరు చెంపలు వేసుకొని రాజన్నకు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకట స్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, అన్నారం శ్రీనివాస్, కూరగాయల శ్రీశైలం, వస్తాది కృష్ణ, పులి రాంబాబు, జడల శ్రీనివాస్, తోట రాజు, పుల్కం రాజు, సాబీర్, బైరి నాగరాజు, కొక్కుల బాలకృష్ణ, కుమ్మరి శేఖర్, దూలం భూమేష్, ఎల్బీజిత్, తిరుపతి తదితరులున్నారు.

## బద్ధి పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తి పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## రాజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి హరీష్ రావు

**- స్వామివారికి ప్రత్యేక పూజలు**

వేములవాడ, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈవో వినోద్ రెడ్డితోపాటు ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీస్ రావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు, నేతలు, ఆలయ ప్రొటోకాల్ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, ఆలయ



# ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న న్ను ప్రజలకు ఇచ్చిన హామిలను నెవరేర్చలేదని దీనికి నిరసనగా ఈనెల 14 నుండి డిసెంబర్ 9 వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమాలను నిర్వహించ నున్నట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేయకున్నను ఈనెల 14నుండి డిసెంబర్ 9 వరకు విజయోత్స వాలు జరుపుకుంటుందని ఆయన అన్నారు. వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నను అమలు చేయలేదని 420 హామిలో ఒక్కటికూడ అమలు చేయని ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సాధ్యం కాని హామీలను మానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు పొందుపర్చారని మానిఫెస్టోలో ఇచ్చిన హామిలను ఏ ఒక్కటికూడ ఇంతవరకు రాష్ట్రంలో మంథని నియోజకవర్గంలో అమలు చేయలేదన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలను నట్టేట ముంచారని హామిలపైన ప్రజలు ప్రశ్నిస్తే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇచ్చిన హామిలను అమలు చేశామని చెపు ్కోవటం గొప్పకాదని దానిని శ్వేత పత్రంలో విడుదల చేయాలని ఆయన డిమాండ చేశారు. ఇన్ని సంవత్సరాల చరిత్రలో కలెక్టర్‌పైన దాడిచే యటాన్ని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. 420 హామిలను ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఈనెల 14నుండి డిసెంబర్ 9 వరకు మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రజా వంచన దినోత్స వాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నెల రోజుల పాటు ప్రజలు నల్లబ్యాడ్జీలను పెట్టుకొని నిరసన తెలుపాలని ఈ నిరసన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రజా సమస్యలపై ప్రజల మధ్య యాత్రలు నిర్వహిస్తాం

**- ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నను వాటిని ప్రభుత్వం పట్టించు కోవటం లేదని ప్రజల సమస్యలపైన ప్రజల చేత ఈనెలలో ప్రజా చైతన్య యా త్రలను నిర్వహిం చనున్నామని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ విదా నాలపై ప్రజలు తిరగబడుతున్నారని తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమని బిజెపి జిల్లా అద్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాంరెడ్డి కాంప్లెక్సులో బిజెపి జిల్లా స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట ్టంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆచరణకు నోచుకోని హామిలను ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయలేకపోతుందని వీటిపైన డిసెంబర్ మెదటి వారంలో ప్రజా సమస్య లపైన నియోజకర్గాల వారిగా యాత్రలను నిర్వ హించనున్నామని ఆయన తెలిపారు. గతంలోని బిఆర్ఎస్ పాలనకు కాంగ్రెస్ పాలనకు తేడా ఏం లేదని పేనం పైనుండి పాయిలో పడ్డట్టు ప్రజల పరిస్థితి ఉందని అన్నారు. ప్రజా అభీష్టం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపైన తిరుగుబాటు యాత్రలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంస్థాగత ఎన్నికల జిల్లా రిటర్నింగ్ అఫీసర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా



ఎన్నికల సహాయ అధికారి క్యాతం వెంకటరమణ, సభ్యత్వనమోదు ప్రభరి ఆర్ముళ్ల పోచం, పొల్సాని సంపత్‌రావు, కందుల సంధ్యారాణి, గొట్టె ముక్కుల సురేష్‌రెడ్డి,మేరుగు హనుమంత్ గౌడ్, మచ్చగిరా రాము, కొండపాక సత్య ప్రకాశ్, ఆదిరెడ్డి మోహన్‌రావు, నాంపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని మదూకర్ కుటుంబాన్ని పరామార్శించే సమయం లేదా?

మంథని - ప్రభాతవార్త





దళిత కుటుంబానికి చెందిన మంథని మదూకర్ కుటుంబాన్ని పరామార్శించే సమయం మంత్రి శ్రీధర్‌బాబుకు లేదా అని అతని చావును రాజకీయంగా వాడుకున్న మంత్రి అతని తల్లి చనిపోతే కనీసం అకుటుంబాన్ని పరామార్శించక పోవటం విచారకరమని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మంథని లక్ష్మణ్, యూత్ అద్యక్షుడు కొండ రవిందర్ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని మథూకర్ తల్లి చనిపోయిన ననాటినుండి రెండు సార్లు మంథనికి వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు ఖానాపూర్‌గ్రామంలోని మథూకర్ కుటుంబాన్ని పరామార్శించక పోవటం విచారకరమన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతోమంది దళితలు ఇసుక లారీల కింద పడి మరణిం చారని వారి కుటుంబానికి రూ. 20లక్షలు పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు జంజర్ల శేఖర్, ఆరెపల్లి కుమార్, వేల్పుల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంథని మదూకర్ కుటుంబాన్ని పరామార్శించే సమయం లేదా?

మంథని - ప్రభాతవార్త

దళిత కుటుంబానికి చెందిన మంథని మదూకర్ కుటుంబాన్ని పరామార్శించే సమయం మంత్రి శ్రీధర్‌బాబుకు లేదా అని అతని చావును రాజకీయంగా వాడుకున్న మంత్రి అతని తల్లి చనిపోతే కనీసం అకుటుంబాన్ని పరామార్శించక పోవటం విచారకరమని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మంథని లక్ష్మణ్, యూత్ అద్యక్షుడు కొండ రవిందర్ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని మథూకర్ తల్లి చనిపోయిన ననాటినుండి రెండు సార్లు మంథనికి వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు ఖానాపూర్‌గ్రామంలోని మథూకర్ కుటుంబాన్ని పరామార్శించక పోవటం విచారకరమన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతోమంది దళితలు ఇసుక లారీల కింద పడి మరణిం చారని వారి కుటుంబానికి రూ. 20లక్షలు పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు జంజర్ల శేఖర్, ఆరెపల్లి కుమార్, వేల్పుల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంథనిలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో నేడు బుధవారం ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో అండర్ - 17 బాలుర క్రికెట్ టోర్నమెంటు నిర్వహించనున్నట్లు ఎస్‌జిఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ తెలిపారు. మంథనిలో నిర్వహించే ఈ క్రికెట్ టోర్నమెంటులో జిల్లా స్థాయిలో క్రీడాకారులు పాలొ ్ంటారని ఈ టోర్నమెంటును జిల్లా డిఇవో, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

## మంథని వార్త



# కుల గణన సర్వేకు అందరూ సహకరించండి

**-మంథని డీఎల్పీఓ సతీష్**

రామగిరి ప్రభాతవార్త :



ప్రభుత్వ కుల గణన సర్వేకు అందరూ సహకరించలని మంథని డీఎల్పీఓ కొమ్మెర.సతీష్ అన్నారు. రామగిరి మండలంలోని నవాబ్ పెట, బేగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ప్రతిరోజు సర్వేలో 15 ఇండ్లకు తగ్గకుండా సర్వే జరగాలని ఆదేశించారు. సర్వేపై తగు సూచనలు ఎన్యుమారేటర్లకు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు పెంచాల.రత్నాకర్, అంకతి శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు. అదేవిధంగా 15 గ్రామపంచాయతీలో సర్వే వేగవంతంగా జరుగుతుంది. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెళ్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



వివిధ కారణాలతో మృతి చెందిన ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాదర్ల హరీష్, రామగిరి స్వామి, అల్లం ఐలయ్యల కుటుంబాలను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మంగళవారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. అదేవిధంగా గుండె జబ్బుతో బాధ పడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న మారుపాక మధూకర్‌ను, విద్యుత్ షాక్‌కు గురైన కుక్కల సాగర్‌ను వారు పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మైనారిటీ సెల్ అధ్యక్షులు వాజీద్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశ్ని రాజేశం, బొనగాని బల్లయ్య, రామ్ రాజయ్య, ఆకోజ్ అశోక్ చారి, తోడేటి శశి కుమార్, దామ మదన్, తుమ్మల సదయ్య, బొనగాని రమేష్, బర్ల రాజు, తుమ్మల సదయ్య, బొనగాని రమేష్, బర్ల రాజు, అనవేన తిరుపతి, దేశిని రవి, బైరీ రాజు, అడవీ శ్రీరాంపూర్ యూత్ అధ్యక్షుడు వీరుగోని అంజి, యూత్ నాయకులు సాదా స్వామి, కంచం సంతోష్, నీరటి పవన్ కల్యాణ్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పాదయాత్రకు పెద్దఎత్తున తరలివెళ్లిన మండల బిఆర్ఎస్ నాయకులు

బీర్‌పూర్,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సుమన్ ఆధ్వర్యంలో కోరుట్ల నుండి నిర్వహిస్తున్న పాదయాత్రకు పెద్దఎత్తున తరలివెళ్లినట్లు తెలిపారు.రైతుల కోసం మద్దతుగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కోరుట్ల నుండి జగిత్యాల వరకు పెద్దఎత్తున పాదయాత్ర చేయడానికి రైతుల కష్టాలు తీర్చడానికి రైతుల తరపున ప్రభుత్వంతో పోరాడటానికి తమ పాదయాత్రలో పాల్గొంటున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ పాదయాత్రలో బిఆర్ఎస్ నాయకులు హరీష్‌రావు,కేటీఆర్ పాల్గొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండలం నుండి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలుముల రమణ,మెరుగు



రాజేశం,ఉయ్యాల కిషన్,శీలం లింగన్న,వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లినట్లు తెలిపారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్న**

ముత్తారం, ప్రభాతవార్త.
ప్రజల ఆరోగ్యం పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్న అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, వైద్య సిబ్బంది జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్నకు శాలువా కప్పి, పూలబోకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ అన్నప్రసన్న మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిత్యం గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు ఎలాంటి వ్యాధులు సక్రమించకుండా తగిన



సూచనలు చేయాలని అన్నారు. అంతేగాకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓసిపి2 లో మధుమేహంపై అవగాహన

రామగిరి ప్రభాతవార్త :



రామగుండం3, ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గనిలో మంగళ వారం మధుమేహం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ నెల 13వ తేది అంతర్జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓసిపి2 ఉద్యోగులకు నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా రామగుండం ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మ హాజరై మధుమేహం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మధుమేహం వ్యాధి బారిన పడడానికి గల కారణాలు, అదేవిధంగా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. మధుమేహం ఉన్నవారందరు కూడా క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి,వారి సలహా మేరకు మందులు వాడుతూ, ఆహారనియమాలు పాటించాలని అన్నారు.అదేవిధంగా శీతాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఉద్యోగి వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె.వి.రామారావు,గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి,రామిళ్ళ మనోహర్,అధికారుల సంఘం నాయకులు టి.నాగేశ్వరరావు, భద్రతా అధికారి ఆసిఫ్ యాసిన్, సంక్షేమాధికారి బి.మురళి,ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండలంలో ఇంటింటి సమగ్ర సర్వే

ప్రభాతవార్త ఎలిగేడు



తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వే మంగళవారం మండలంలోని 12 గ్రామాల్లో 840 ఇళ్ళను సర్వే చేసినట్లు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు సర్వేను మండల ప్రత్యేక అధికారి రమేష్ కుమార్ నాయుడు శివ పెల్లి గ్రామంలో పరిశీలించారు ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ జగదీశ్వర్ ఎనిమినేటర్స్ ప్రజలు పాల్గొన్నారు

# గాయత్రి విద్యానికేతన్‌లో వైద్య శిబిరం

పెద్దపల్లి ప్రభాత వార్త :



గాయత్రి విద్యానికేతన్ లో గత మూడు రోజులుగా విరాజ్ హాస్పిటల్ పెద్దపల్లి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు వైద్య శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు డాక్టర్ రాజ్ కుమార్ డెంటల్, డాక్టర్ ఆంథోని రెడ్డి, డాక్టర్ నవీన్, లయన్స్ క్లబ్ విజన్ కేర్ నేత్ర వైద్య నిపుణులు పూదరి దత్తా గౌడ్, అబ్దుల్ వాసే లు పాల్గొని విద్యార్థులకు దంత సంబంధిత, నేత్ర సంబంధిత మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గాయత్రి విద్యా సంస్థల కరస్పాం డెంట్ అల్లెంకి రజినీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్య వచ్చిన తర్వాత బాధపడే కంటే అసలు సమస్య రాకుండా చూసుకోవడమే అత్యుత్తమన్నారు. అనంతరం పిల్లలకు ఆరోగ్య సంరక్షణ విషయంలో తీసు కోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బైపాస్ లేకపోవడం వలనే ప్రమాదాలు

**-సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు అశోక్**

పెద్దపల్లి ప్రభాతవార్త :



పెద్దపెల్లి లో బైపాస్ రోడ్డు లేకపోవడం వలనే నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి మృతి చెందుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సోమవారం రాత్రి రంగంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డైలీ కార్మికులు కుక్క అమృత, కుక్క పద్మ, చనిపోయారని, ఇంకొకరికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు . మూడు ఏళ్లలో 70 రోడ్డు ప్రమాదాలు జరిగితే సుమారుగా 40 మంది మృతి చెందారన్నారు . ప్రమాదాలను నివారించడానికి బైపాస్ రోడ్డు ఎంతో అవసరమని ప్రభుత్వం దృష్టికి అనేక సార్లు సిపిఎం పార్టీగా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం , మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపెల్లి రవీందర్ , ఆర్ల సందీప్, భాస్కర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ మృతి తీరని లోటు

**- భౌతికఖాయానికి పూలు వేసి ని వాళ్ళు అర్పించిన సిడిపిఓ**

ఓదెల ప్రభాత వార్త.



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్న ఏల్పుల శారద 35 సంవత్సరాలు. గత 20 రోజులుగా తీవ్ర జ్వరంతో బాధ పడుతూ జిల్లా ఆసుపత్రిలో చేరారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిందని తెలపడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి భర్త,ఇద్దరు కుమారులు ఉన్నారు.ఆమె భౌ తిక కాయనికి పూలు వేసి నివాళులర్పించిన సీడీపీఓ కవిత, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ అంగన్వాడీ సూపర్ వైజర్ ఉమా అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# ఎస్సై,ఏఎస్ఐలను సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు

రామగిరి ప్రభాతవార్త :





రామగిరి ఎస్ ఐ చంద్రకుమార్,ఏఎస్ఐ స్వామిలను ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే శాలు వాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆదర్శవంతమైన సేవలు అందిం చాల న్నారు.సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటి రావు మరియు తోట మొండయ్య నాగన్న పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు



ప్రభాతవార్త ఎలిగేడు
సుల్తానాబాద్ టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్రావు గట్టపల్లి మాజీ సర్పంచి రాజమౌళి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ వేగోలపు శంకరయ్య గౌడ్ లు మంగళవారం ఎలిగేడు మండలం శివ పెల్లి గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్వగృహంలో టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి ఎమ్మెల్యే చింతకుంట కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయం చైర్మన్ అంతటి అన్నయ్య గౌడు సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్ రావు అబ్బయ్య గౌడు సాయిరి మహేందర్లతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సకాలంలో సర్వే పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సంబంధిత అధికారులతో సమీక్ష**



సిరిసిల్ల బ్యూరో , నవంబర్ 13, ప్రభాతవార్త : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ జిల్లాలో సకాలంలో పూర్తి చేసేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, ప్రతి రోజు నిర్దిష్ట లక్ష్యం మేరకు ఇండ్ల సర్వే జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, ఎదురవుతున్న ఇబ్బందులు, చేపట్టాల్సిన చర్యలపై మండ లాల వారీగా కలెక్టర్ సమీ క్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 1531 ఈబీ బ్లాక్ లలో 1 లక్షా 92 వేల 432 ఇండ్లలో సర్వే చేపట్టాల్సి ఉండగా ఇప్పటి వరకు మొత్తం 49 వేల 918 ఇండ్లలో (26 శాతం) సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. గంభీరావు పేట, ముస్తాబాద్ ,ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి మండలాల్లో సర్వే నిర్వహణలో వేగం పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు సకాలంలో ఎన్యుమరేషన్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. మండలాల్లో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ లతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, టీచర్ల స్థానం లో రిజర్వ్ సిబ్బంది వాడుకొని సర్వే వేగంగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి స్వచ్ఛందంగా మాత్రమే సమాచారం తీసుకోవాలని ఎక్కడ ఎటువంటి సమాచారానికి బలవంతం చేయవద్దని కలెక్టర్ సూచించారు. సర్వే కారణంగా ఎటువంటి పథకాలు కోల్పోమని ప్రజలకు భరోసా కల్పించాలని, అపోహలు తొలగిస్తూ ప్రజల నుంచి సమాచారం సేకరించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వేములవాడ, సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేశ్వర్ , వెంకట ఉపేందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దగ్గరయ్యేందుకు మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మక్కాన్‌సింగ్

**వనభోజనాల పేరుతో ఆత్మీయ సమ్మేళనాలు**



పాలకుర్తి ప్రభాతవార్త. గెలిచి సంవత్సర కాలం దగ్గరవుతున్న ఈ తరుణంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ప్రజలకు దగ్గర అయ్యేందుకు మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్తీక వనభోజనాల పేరుతో పాలకుర్తి మండలంలో గ్రామ గ్రామాన ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించేందుకు మంగళవారం నాంది పలికారు. వేమునూరు గ్రామంలో ఆయన మొదటి ఆత్మీయ సమ్మేళనాన్ని తన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యులుగా భారీ మెజారిటీతో గెలిపించి తనకు అండగా నిలిచిన ఆత్మీయులందరికి మరింత దగ్గర అయ్యేందుకు తన సతీమణి మనాలి ఠాకూర్ కార్తిక వనభోజ నాలతో అందరి తో కలుద్దామని సూచిం చడంతో కార్తీక వనభోజ నాలను ప్రారంభించడం జరిగిం దని అన్నారు. ఎక్కడో ఒకచోట కార్య క్రమాన్ని నిర్వ హించి చేతులు దులుపు కోవడం కాకుం డా గ్రామ గ్రామాన అందరిని కలిసి అందరి ఆశీస్సులు పొందేందుకు ఈ వనభోజనాలు తమకు అవకాశాన్ని చ్చా యని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభిప్రాయపడ్డారు. గత తొమ్మిది నెలల నుండి నిరంతరం ప్రజల కోసం తాము శ్రమిస్తున్నామని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేందుకు కోట్ల రూపాయల నిధులను తీసుకువస్తున్నట్టు వివరిం చారు. త్వరలో పాలకుర్తి మండల రూపురేఖలు మారుతాయని అన్ని గ్రామాల్లో గతంలో పట్టించుకోని పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని అన్నారు. మండలానికి చెందిన ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభిప్రాయ పడ్డారు. ఓటు బ్యాంకు రాజకీయాలు తమ నైజం కాదని ఈ సందర్భంగా మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. వనభోజనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ అన్ని తానై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముక్కెర శ్రీనివాస్, బయ్యపు మనోహర్ రెడ్డి, పరిష వేణి శ్రీనివాస్ గంగాధర రమేష్ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ బి.సత్య ప్రసాద్

వెల్గటూర్,ప్రభాతవార్త : వెల్గటూర్,ఎండపల్లి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ప్యాక్స్,ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం లోని ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యం ఎక్కడా కూడా దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకే అమ్ముకోవాలని రైతులకు సూచించారు. సన్నబియ్యంను కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ప్రభుత్వం ప్రత్యేకంగా ఇస్తున్న 500 రూపాయల సబ్సిడీ పొందాలని తెలిపారు. సెంటర్‌లకు సంబంధించి పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కుప్పలు మ్యాచర్కు వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. తూకం వేస్తున్న ధాన్యం కాంటాలను స్వయంగా పరిశీలించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని అదనపు కాంటాలు వేసి ఎప్పటి కప్పుడు కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎండపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి ఎన్యూమరేటర్లకు



సహకరించాలన్నారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధు సూదన్,తహశీల్దార్ ఆర్.శేఖర్,ఎంపిడివో రవి కాంత్,డిఆర్డీవో రఘువరుణ్,ఆర్ఐ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వే సకాలంలో పూర్తి చేయాలి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ధర్మారం మండలంలోని ప్రభుత్వ భూముల సర్వే, ధాన్యం కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మారం మండలంలోని భూమి లేని నిరుపేదలకు అసైన్మెంట భూమి పంపిణీ చేసే దిశాచర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను చేపట్టాలని అన్నారు. ధర్మారం మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వ విప్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన నాణ్యమైన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని ఎప్పటికప్పుడు చెల్లింపులు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, డిసిఓ శ్రీమాల, ఏడి సర్వే శ్రీనివాస్, ఆర్డీఓ గంగయ్య, తహశీల్దార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పిల్లల సంరక్షణ,విద్య పట్ల వాల్మీకి ఆవాసం కృషి అభినందనీయం

**-జిల్లాస్థాయి తనిఖీ కమిటీ చైర్మన్,అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పిల్లల సంరక్షణ,విద్య పట్ల వాల్మీకి ఆవాసం చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లాస్థాయి తనిఖీ కమిటీ చైర్మన్,అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ,జిల్లా బాలల రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన జిల్లాస్థాయి తనిఖీ కమిటీ జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2015 ప్రకారం వసతి గృహాల పనితీరుపై స్థితిగతులపై తనిఖీ చేశారు.జిల్లాస్థాయి తనిఖీ కమిటీ చైర్మన్,జిల్లా స్థాయి సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా.బోనగిరి నరేష్,జిల్లా బాలల సంరక్షణ అధికారి హరీష్,తనిఖీ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్,హరి అశోక్‌కుమార్, కె.రాజ్‌కుమార్,వైద్యాధికారి డా.పి.సతీష్,పిల్లల వైద్యుడు డా.పూర్ణచందర్, వాల్మీకి ఆవాసం అధ్యక్షుడు జిడిగె పురుషోత్తం సభ్యులు సంపూర్ణచారి,మధుకర్ కైలాసం,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాల్మీకి ఆవాస నిర్వాహకులు పిల్లల పట్ల చూపుతున్న శ్రద్ధ,విద్యా బోధన,భోజన వసతి,ఇతర సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి,నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి ఎంపిక చేసిన నిరుపేద విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన చేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న వాల్మీకి ఆవాసం సేవా భారతి కృషిని ప్రశంసించారు.విద్యార్థులు లక్ష్యసాధన కోసం కష్టపడుతూ జీవితంలో క్రమశిక్షణతో ఎదగాలని హితవు పలికారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వాల్మీకి ఆవాసం ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం జిల్లా కేంద్రంలోని బాలసదన్‌ను తనిఖీ చేసి సౌకర్యాలను పరిశీలించారు. పారిశుద్ధ్యం,ఇతర సౌకర్యాలు మెరుగుపరచాలని పరిస్థితిలో మార్పు రాకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు.

**మానవజాతితో పాటు..**

# మా వానర జాతిని కాపాడు శివయ్య

**- అడవులను నరికేస్తున్నారు..**

**-ఊళ్లోకి వస్తే తరమేస్తున్నారు..**

**- ఓ వానరుని మొర**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



ఈ కలియుగంలో మానవ జాతిలోని మనమంత.. వానరుడు (కోతి) నుండే మనిషిగా వచ్చామని, వానరునికి, మనిషికి దగ్గర సంబంధాలు ఉన్నాయని నిత్యం వల్లెవేస్తున్నారు. 50ఏళ్లుగా అడవులను నరికివేస్తు వస్తున్నారు. అడవులు తరిగిపో వడంతో ఆకలికి తట్టుకోలేక, తినడానికి పండు, కాయ, ఏవి దొరకక చివరికి త్రాగడానికి నీరు లభించక, చావు బ్రతుకుల మధ్య వానరులు పట్టణాలలోకి, గ్రామాల్లోకి వస్తే.. మమ్ముల్ని మానవ జాతి తరిమి తరిమి కొడుతున్నారు.. ఓ శివయ్య.. ఈ కార్తిక మాస పర్వదినాన నీ పాదాలకు నమస్కరిస్తున్న, మానవులకు ఏ విధంగానైతే మూడు పూటల అన్నం ఇస్తున్నావో.. మా వానర జాతికి పండు, ఫలాలు కడుపు నిండడానికి ఏవైన ప్రసాదించు.. ఈశ్వర, పరమేశ్వర అంటూ ఓ వానరం సాక్షాత్తు శివలింగానికి మంగళవారం ప్రబోదిని ఏకదశి పవిత్ర పర్వదినాన మహాదేవునికి మొరపెట్టుకున్న దృశ్యాలు ఆ కోతి శివలింగంపై రెండు కాళ్ల పెట్టి, శిరస్సు లింగానికి ఆనిచ్చి మొరపెట్టుకుంటున్న దృశ్యం భక్తకోటిని ఎంతగానో ఆలోచింపజేస్తుంది. ఇప్పటికైన ప్రతి వ్యక్తి తన పుట్టిన రోజున, తన పెళ్లి రోజున, వారి ఇండ్లలో జరుగుతున్న శుభ కార్యాక్రమాలలో ఒక వ్యక్తి సంవత్సరానికి ఒక చెట్టు నాటితే, మానవజాతి వానర జాతికి చేయుతనిచ్చినవారము అవుతాము. వానరం శివలింగానికి మొర పెట్టుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

## అంతర్ జ్ఞానాన్ని బయటకు తీయడం ప్రాజెక్ట్‌లతోనే సాధ్యం

**- విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్**

**- విశ్వ భారతిలో సైన్స్ ఫెయిర్**

**- 400 ఎగ్జిబిట్స్ ప్రదర్శించిన విద్యార్థులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

విద్యార్థుల్లో అంతర్ జ్ఞానాన్ని బయటకు తీయడం కేవలం ప్రాజెక్టలతోనే సాధ్యమని విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ అన్నారు. ఎన్టీపీసీ విశ్వభారతి హైస్కూల్‌లో ఫస్ట్ క్లాస్ నుంచి ఫిఫ్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులకు సైన్స్ ఫెయిర్‌ను మంగళవారం నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, సైన్స్, సోషల్ సబ్జెక్ట్‌లో సుమారు 400 మంది ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. పిల్లల తల్లిదండ్రులు కూడా ఈ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను గమనిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ పిల్లలు తాము నేర్చుకుంటున్న సబ్జెక్టలలో మరింత నైపుణ్యాన్ని సాధించేందుకు ఈ సైన్స్ ఫెయిర్స్ దోహద పడుతాయని అన్నారు. ఇలాంటి ఎగ్జిబిట్స్ చేసిన విద్యార్థులు రాబోయే 20 ఏళ్ల తరువాత గొప్ప శాస్త్రవేత్తలుగా మారడానికి అవకాశం ఉంటుందని, ఆ దిశగా తీసుకెళ్లడానికే తమవంతు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ కో ఆర్డినేటర్ సునీత, పాఠశాల హెడ్ మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించుదాం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం జగ్గారావు పల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర కుటుంబ సర్వే పై తెలంగాణ సాంస్కృతిక సారధి సారధ్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు వివరాలు అందజేసి సహకరించాలని తెలంగాణ సాంస్కృతిక సారధి పొత్తూరి రాజు కళాబృందం కళా ప్రదర్శన నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధీ, రాజకీయ, కుల గణన వివరాల కోసం గ్రామంలో నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ఇంటింటికి వచ్చే ప్రభుత్వ అధికారులకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని వివరించారు. వివరాలు చెప్పే సమయంలో తప్పులు లేకుండా సమాచారాన్ని అందించాలని, కుటుంబ సభ్యుల అందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఫోన్ నెంబర్లు, ధరణి పాస్ పుస్తకం చూపించాలని అర్థవయ్యే విధంగా అవగాహన కల్పించారు. అదే ప్రభుత్వ పథకాలపై పాటల ద్వారా చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూదూరు సంజీవ్, అంతడపుల ఝాన్సీ, అంతడపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం అడుగులు!

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి అడుగులు పడుతున్నాయి. వారంలోగా ఇందిరమ్మ కమిటీలకు ఆమోదం తెలపనున్నారు. అర్హుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్ తీసుకురానున్నారు. ఈసారి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అర్హులైన లబ్దిదారులకు ఇల్లు సొంతమయ్యేలా సొంత స్థానంలో ఉన్నవారికి తొలి ప్రధాన్యం ఇవ్వనున్నారు. జగిత్యాల జిల్లాలో తొలి దశలో 12500 ఇళ్లకు ఆర్థికసాయం అందనుంది. ఎట్టకేలకు పథకం అమలుకు అడుగులు పడుతుండడంతో లబ్దిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, కాడా స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులపై దుద్యాల మండలంలో జరిగిన దాడికి నిరసనగా జగిత్యాల జిల్లా సముదాయంలో రెవన్యూ ఉద్యోగులు, టిఎన్జీవోలు, జెఎసి నాయకులు నల్ల బ్యాడ్జ్‌లు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, రెవెన్యూ డివిజినల్ అధికారి పి. మధుసూదన్, ఆర్డీవో మెట్‌పల్లి ఎన్. శ్రీనివాస్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ తరపున మాట్లాడుతూ వికారాబాద్ కలెక్టర్, సిబ్బందిపై జరిగిన దాడి చాలా బాధాకరమని, ప్రభుత్వం ద్వారా ఫార్మాసిటీ కొరకు భూసేకరణ కొరకు వెళ్లిన ఉద్యోగులపై దాడి చేయడం చాలా బాధకరమని ఈ దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, టిఎన్జీవో నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోవర్ధన్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కూన గోవర్ధన్, వైస్ చైర్మన్ గా తిపిరెడ్డి అంజిరెడ్డి లను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. గత కొన్ని రోజులుగా మెటుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి పై సందిగ్ధం ఉండగా.. నూతన మార్కెట్ కమిటీ ప్రభుత్వం నియమించడంతో సందిగ్ధానికి తెరలేచింది. వీరి నియామకం పట్ల పలు వురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్.బీ.ఎస్.కే ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు..

రామగిరి ప్రభాతవార్త:

ఆర్. బీ. ఎస్. కే మొబైల్ టీమ్ "ఏ" మంథని వైద్య బృందం ఆధ్వర్యంలో మంగళవారం కమాన్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంటి హిమోగ్లోబిన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అందత్వం నివారణ కోసం అవసరమైన విద్యార్థులకు మందులు అందజేశారు. ఈ సందర్బంగా విద్యార్థి దశలో అంధత్వం రాకుండా తీసుకోవాల్సి న ఆహారం, పాటించవలసిన నియమాలు విద్యార్థులకు వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్. బీ. ఎస్. కే వైద్యులు డాక్టర్ ఎం. విజయ్ కుమార్, డాక్టర్ బి. ఐశ్వర్య, ఫార్మసిస్ట్ శారాధ, ఏ. ఎన్. ఎం నిర్మల, నేత్ర వైద్య సహాయకుడు సమ్మయ్య, మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

రామగిరి ప్రభాతవార్త :

కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన కొల్లూరి సుధాకర్ కు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎల్ఓసి మంజూరు చేయించారు. కమాన్పూర్ కు చెందిన కొల్లూరి సుధాకర్ కు నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ మోకాలు శాస్త్ర చికిత్స కోసం మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవించుకోగా ఆయన 1,25,000 రూపాయల ఎల్ఓసిని మంత్రి మంజూరు చేయించారు. మంగళవారం మంత్రి సహాయకులు చెక్కును క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## డిసెంబర్ వరకు ఎన్ సి డి స్క్రీనింగ్ పూర్తి చేయాలి

రామగిరి ప్రభాతవార్త :

మండలంలోని బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిఎంహెచ్వో ప్రసన్న కుమారి తనిఖీ చేపట్టారు. అన్ని అరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఎన్సీడి స్క్రీనింగ్ 30 సంవత్సరాలు దాటిన జనాభా లో బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల ను స్క్రీనింగ్ ద్వారా ఇప్పటి వరకు 70శాతం పూర్తి అయిందన్నారు. డిసెంబర్ వరకు వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు కాబట్టి స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ సందర్బంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమము లో వైద్యులు ప్రదీప్ కుమార్, సి హెచ్ ఓ భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో ఇంటింటి సమగ్ర సర్వే ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కచ్చితంగా అమలు చేయాలని ప్రతి కుటుంబం పూర్తి వివరాలు తమకు తెలియజేయాలని ప్రతి ఒక్క కుటుంబం సమగ్ర సర్వేలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాలు ప్రభుత్వానికి తెలపాలని సర్వే అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే అదికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణ కోసం సమిష్టిగా కృషి చేయాలి

ధర్మపురి,ప్రభాతవార్త :

హిందువులందరూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం సమిష్టిగా కృషి చేయాలని బజరంగ్‌దళ్ తెలంగాణ ప్రాంతం కన్వీనర్ శివరాములు అన్నారు. గతంలో అయోధ్యలో మరణించిన కర సేవకులను స్మరిస్తూ ధర్మపురిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు బజరంగ్‌దళ్ కార్యకర్తలు 36 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్బంగా శివరాములు మాట్లాడుతూ గ్రామగ్రామాన గ్రామ రక్షక దళం బజరంగ్‌దళ్ టోలి నిర్మాణం చేయాలని సూచించారు. రక్తదాన శిబిరాన్ని సందర్శించిన స్థానిక సిఐ రామ్‌నర్సింహారెడ్డి రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ బాద్యులు అల్లం దుర్గాప్రసాద్, రాధాకృష్ణారెడ్డి, కస్తూరి రాజన్న, రోహిత్, మ్యాన పూర్ణచందర్, మామిడాల రవీంధర్, వెల్లందుల బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితుడి అరెస్ట్

కొనరావుపేట, ప్రభాతవార్త.

గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడిని మంగళవారం పట్టుకొని అరెస్ట్ చేసినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొనరావుపేట మండలం సుద్దాల గ్రామ శివారులో కావేరి కాటన్ మిల్ వద్ద గతంలో గంజాయితో పట్టుబడిన సుద్దాల గ్రామానికి చెందిన వడ్లూరి వెంకటేష్‌ను రిమాండ్‌కు పంపించగా, ఇదే కేసులో నిందితుడైన నిజామాబాద్ జిల్లా భీమ్గల్‌కు చెందిన ఎం.ఎ. ఫాసి పరారీలో ఉండగా, నిందితుడు ఇంటి వద్ద ఉన్నాడనే సమాచారం తో పోలీస్ ప్రత్యేక బృందం ఫాసీని పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. యువత డ్రగ్స్ బారీన పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపామన్నారు. గంజాయి రవాణా చేసిన, సేవించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కిడ్నీ బాధితునికి రూ.40వేల ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రభాత నడక, వ్యాయామం చేయడానికి నిత్యం వందలాది మంది వస్తూ ఉంటారు. అందులో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సింగరేణి అధికారులు, కార్మికులు, క్రీడాకారులు, పోలీసులు, రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు, యువకులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా, గ్రౌండ్‌కు వచ్చే వాకర్స్ అందరూ కలిసి వాకర్స్ అసోసియేషన్‌గా ఏర్పడ్డారు. తమలో ఎవరికైనా ఏ ఆపద వస్తే ఆర్థికంగా ఆదుకోవడానికి వారు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారు. అంతేగాకుండా పట్టణంలో ఎవరైనా కష్టాల్లో ఉంటే ఆదుకోవాలనే తలంపుతో ఇప్పటికే వారు పలు సేవా కార్యక్రమాలు చేశారు. అందులో భాగంగా గోదావరిఖని వస్త్ర దుకాణంలో గుమాస్తాగా పని చేస్తున్న శశి ప్రసాద్ అనే వ్యక్తి అనారోగ్యం పాలయ్యాడు. అతని రెండు కిడ్నీలు పాడవటంతో డయాలసిస్ చేయించుకుంటున్నారు. ధీనమైన స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న వాకర్స్ కలిసి నగదు జమా చేసి ఆదివారం అందించారు. దాదాపు 43వేల రూపాయలను శశి ప్రసాద్ కుటుంబానికి అందజేశారు. వాకర్స్ చేస్తున్న సమాజ సేవను ప్రతీ ఒక్కరూ కొనియాడుతున్నారు.

## సింగరేణి ఆర్జీ I జిఎం కార్యాలయం ముందు ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ముందు ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పర్సనల్ మెనేజర్ కిరణ్ కుమార్ ద్వారా ఆర్జీ 1 జిఎంకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంస్థకు వచ్చిన లాభాల్లో 5వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, కానీ ఆర్జీ 1 డివిజన్ పరిధిలోని సులబ్ కాంప్లెక్స్‌లలో పని చేస్తున్న సుమారు 24 మంది కాంట్రాకుట కార్మికులకు ఇప్పట ఇరవకు ఇతర డివిజన్‌లో సులబ్ కాంప్లెక్స్‌లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులక ఇప్పటి వరకు ఇతర డివిజన్‌లలో సులబ్ కాంప్లెక్స్‌లలో పని చేస్తున్న కార్మికులకు ఇచ్చిన విధంగా లాభాల వాటా 5వేల రూపాయలు ఇవ్వలేదని, అన్నారు. వెంటనే వీరిని యాజమాన్యం గుర్తించి లాభాల వాటా 5వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, డి.మల్లేశ్వరీ, సంతోష్ కుమార్, డి.సమ్మయ్య, ఎ.దుర్గ, మిరియాల సరోజన, టి.దామోదర్, మదునయ్య తదితరులున్నారు.

## వైభవోపేతంగా లక్ష దీపార్చన మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.

మార్కండేయ శివాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనీలోని శ్రీ మార్కండేయ శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా లక్ష దీపార్చన మహోత్సవం వైభవోపేతంగా ప్రారంభమైంది. తొలి రోజు మంగళవారం మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 20వేల దీపాలను వెలిగించారు. శివాలయ ఆచార్యులు రాఘువచార్యులు లక్షదీపార్చన విశిష్టతను వివరించి, బోళాశంకరుడికి మహిళా భక్తులచే పంచామృతాలతో అభిషేకింపజేసి, వివిధ పూలతో అలంకరించి, నక్షత్ర హారతితో స్వామివారిని ఆరాధించారు. తదుపరి సుతారి వాణి, ఉండవేన కమల, బండారి అనూష, రావుల రాణి, మేతి మాలతి జ్యోతిప్రజల్వన చేసి, మహిళా భక్తులచే ఇరవై వేల దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వారు అమ్మవారికి కానుకగా తోట సంధ్యారాణి, ఆకుల రాధా చీరలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి బండారి రాజమల్లు, కోశాధికారి గడ్డం రవి గౌడ్, ముఖ్య సలహాదారు కొండి లక్ష్మిపతి, సభ్యులు తాటిపాముల రాజేష్, లెంకల రాజిరెడ్డి, తోకల మల్లయ్య, బోయిన కొమురయ్య, దిడ్డి ఎల్లయ్య, చిలక శ్రీనివాస్, వీరారెడ్డి, రాపల్లి సాంబమూర్తి, సిరిపురం రమేష్, మాటేటి సతీష్, బొద్దుల వేణు, దారా శ్రీనివాస్, ఆడేపు రాజమౌళి తదితరులున్నారు.

## సనాతన శివాలయానికి కార్తీకశోభ

### కార్తీకపౌర్ణమి వేడుకకు ముస్తాబు

### ఈనెల 15న దీపోత్సవ సంబురం

**గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త**

గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం కార్తీక శోభతో వెలిగిపోతోంది. శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసంగా చెప్పుకునే కార్తికమాస ఉత్సవాలను ఆలయంలో ఈనెల 2నుండి నిరంతర ప్రత్యేక కార్యక్రమాలతో నిర్వహిస్తున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ఆలయంలో ఏకశిలపై కొలువుదీరి ఉన్న శివపార్వతుల విగ్రహాలను మంగళకరంగా అలంకరించి నిత్య పూజలు నిర్వహిస్తుండగా ప్రతిరోజు వేకువ జామున్నే గుడికి వెళుతున్న భక్తులు ఆదిదంపతులను తనివితీరా దర్శించుకొని పులకించిపోతున్నారు. అదేవిధంగా ఆలయంలోని మరో గర్భగుడిలో ఉన్న శివలింగానికి కూడా ఉదయం, రాత్రి వేళల్లో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పంచా నాదాలతో హారతి పడుతున్నారు. రోజుకోరకంగా ఫల, పత్ర, పుష్పాలతో, వివిధ రకాల ధాన్యాలతో, కరెన్సీ నోట్లతో శివలింగాన్ని అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభంపై ప్రతిరోజు రాత్రి ఆకాశదీపాన్ని ఆవిష్కరిస్తున్నారు. ఇదే మాసంలో మధ్యలో వచ్చిన నాగులచవితి పండుగను కూడా ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. కాగా ఈనెల 15న కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రత్యేక వేడుకలు నిర్వహించేందుకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆరోజు ఉదయం 4 గంటల నుండే అభిషేకాలు, అర్చనలు ప్రారంభిస్తారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంపై అదేరోజు రాత్రి శివపార్వతుల కళ్యా ణోత్సవం నిర్వహించి ఆ తర్వాత దీపోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వపిాంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీపోత్సవం తర్వాత జ్వాలాతోరణ వేడుక, తీర్థప్రసాద వితరణతో కార్తీకపౌర్ణమి పర్వదిన కార్యక్రమాలను ముగిస్తారు. దీపోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రమిదలు ఏర్పాటు చేస్తారని, ఇందులో పాల్గొనే భక్తులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి నూనె, వత్తులతో రావాలని ఆలయ కమిటి కోరింది. దీపోత్సవానికి ఈసారి ఎలాంటి రుసుము వసూలుచేయడం లేదని కమిటి ప్రకటించింది.

## అవసరమైతే సర్వే గడువు పొడగించండి

### - సమగ్ర కుటుంబ సర్వేలో ఉపాధ్యాయులను టార్గెట్ పేరుతో వేధించడం సరికాదు

### టిపిటిఎఫ్ ప్రకటన

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో టిపిటిఎఫ్ ఉపాధ్యాయ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో టిపిటిఎఫ్ నాయకులు,ఉపాధ్యాయుల తరపున ఒక ప్రకటన విడుదల చేశారు.కొత్తగా డిఎస్సీలో ఉపాధ్యాయులు వచ్చి,ప్రాథమిక తరగతుల బోదనగాడిలో పెడుదామని అనుకున్న ఉపాధ్యాయులకు సర్వేపేరుతో విధులు కేటాయించి,ఒక్కపూట మాత్రమే పాఠశాలలు నడపడం వల్ల అటు తల్లిదండ్రుల నుండి ఒత్తిడి ఎదుర్కొంటున్నామని,మరొకవైపు ఉపాధ్యాయుల మెడపై కత్తిపెట్టి,టార్గెట్‌లు విధిస్తూ,రోజుకు 20 నుండి 25 కుటుంబాల సర్వే చేయాలని ఒత్తిడి చేయడం,సెలవులు పెట్టొద్దని వేదింపులకు గురిచేయడం తగదని టిపిటిఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు.ఒక్కొక్క ఉపాధ్యాయుడు పగటిపూట సుమారు 4 గంటలు సర్వేచేస్తే 10 నుండి 12 వరకు చేసే అవకాశం ఉంది.అలాంటప్పుడు 20 నుండి 25 టార్గెట్ పెట్టడమంటే ఉపాధ్యాయులను తీవ్రమైన ఒత్తిడిలోకి నెట్టడమే అవుతుందని దీని వల్ల రవాణా సదుపాయం సరిగ్గా లేని గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న లేడి టీచర్స్ చాలా అవస్తలు పడాల్సి వస్తుంది.కావున ఉన్నతాధికారులు ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడం కాకుండా అవసరమైతే సర్వే గడువును పొడిగించాలని టిపిటిఎఫ్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

==

### 16న కలెక్టరేట్,ఆర్డీవో,ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడికి పిలుపు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని 14 లక్షల మంది విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ నెల 16 తేదిన రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు చేపడతారని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ మాజీ సభ్యుడు కృష్ణయ్య తెలిపారు.విద్యార్థులు కళాశాలను బహిష్కరించి జగిత్యాల జిల్లాలోని కలెక్టరేట్,ఆర్డీవో,ఎమ్మార్వో కార్యాలయాలు ముట్టడిస్తామని జగిత్యాల జిల్లా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు దండుగుల వంశీ ఓ ప్రకటనలో తెలిపారు.

## రాజన్న ఆలయంలో ఘనంగా కార్తీక దీపోత్సవం

**వేములవాడ, ప్రభాతవార్త.**

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం ఘనంగా కార్తీక దీపోత్సవం జరిగింది. ఈ వేడుకల్లో తొగుట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవ నంద స్వామి వారు పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో కార్తీక మాసం సందర్భంగా భక్తులను అనుగ్రహభాషణం చేస్తూ 100 కోట్ల జన్మలు అనుభవించిన తర్వాతనే మానవ జన్మ వస్తుందని, ఈ జన్మలో చేసే పాప పుణ్యాలు భగవంతుడు చూస్తాడని, మానవ జన్మ తర్వాత మరో జన్మ ఉండదని అన్నారు. కార్తీక మాసంలో చేసే ప్రతి పూజ భగవంతుని సన్నిధికి చేరుస్తాయని, యోగ నిద్రలో ఉన్న విష్ణు మూర్తి ఈ రోజు యోగ నిద్ర నుంచి లేస్తారని, ఈ రోజు భగవంతున్ని పూజిస్తే సకల పాపాలు తొలగిపోయి, పుణ్యం వస్తుందని అనుగ్రహ భాషణ చేశారు. అనంతరం దేవస్థానం తరుపున ప్రచురించిన 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

### - పట్టుబడిన 9 మంది పేకాట రాయుళ్ల

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగిరెడ్డి పల్లిగ్రామ శివారు ప్రాంతంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాడుతున్నారనే సమాచారం మేరకు మంచిర్యాట టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ః రాజేష్, గోదావరిఖని టూటౌన్ పోలీసులతో కలిసి పేకాట స్థావరంపై దాడుల చేశారు. ఈ దాడిలో 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 71,690 రూపాయల నగదు, 09 ముబైల్ ఫోన్స్, నాలుగు బైక్‌లు, పేక ముక్కులను పట్టుకున్నట్లు తెలిపారు. మరో ఇద్దరి పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడ్డ వారిలో గాండ్ల సంపత్, గుర్రాల తిరుపతి, మహమ్మద్ జహంగీర్, బీరుక సమ్మయ్య, బీరుక రమేష్, మహమ్మద్ రఫీ, కాశిరెడ్డి నర్సింహులు, తోడేటి రమేష్, తోడేటి శ్రావణ్ ఉన్నారని, పరారీలో ఉన్న వారిలో ఉదర తిరుపతి, కోనాటి సత్యనారాయణ ఉన్నట్లు తెలిపారు., పట్టుబడిన వారిని, స్వాధీనం చేసుకున్న నగదు, బైక్‌లు, సెల్‌ఫోన్‌లను తదుపరి విచారణ నిమిత్తం టూటౌన్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

## తీగలవేణి పిఎస్‌ను సందర్శించిన ఎమ్మీఓ

**గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని పాఠశాలల పర్యవే క్షణలో భాగంగా గూడూరు ఎమ్మీఓ రవికుమార్ మంగళవారం తీగలవేణి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి విద్యా ర్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిలను తెలుసుకున్నారు. తన గురువుతో పాటు ఒకే మండలంలో తాను విధులు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా గురువు పని చేసే పాఠశాలను ఆయన శిష్యుడు ఎమ్మీఓ హోదాలో సందర్శించి తనిఖీ చేయడం ప్రత్యేకతను సంతరించుకుందని ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభిప్రాయపడ్డారు. తనిఖీ సమయంలో హైస్కూల్ హెచ్‌ఎం ఫరూఖ్, ఉపాధ్యాయులు ధర్మానాయక్, ఈకె లక్ష్మయ్య, ఉదయ్ కిరణ్, రేణుక, రాములు, ప్రవీణ్ ఉన్నారు.

## 14న ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

**గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త**

వివిధ కేసుల నేపథ్యంలో సీజ్ చేసిన పలు వాహనాలను ఈనెల 14న బహిరంగ వేలం వేస్తున్నట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఉన్న వాహనాల్లో ఒక మినీ గూడ్స్‌వెహికిల్, టాటా మాంజా కారు, కొన్ని ద్విచక్రవాహనాలు వేలం వేయనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ వేలములో పాల్గొను వారు కార్యాలయం వద్ద ఉన్న వాహనాలను స్వయంగా చూసుకొని వాటికి అవసరమైన డిపాజిట్లు వేలం రోజు ఉదయం 10 గంటల లోపు చెల్లించాలని సిఐ కోరారు. జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో ఈ వేలం ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

## తహసిల్ కార్యాలయ సిబ్బంది నిరసన

**గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త**

వికారాబాద్ జిల్లాలో కలెక్టర్‌తో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులపై ఈనెల 11న జరిగిన దాడిని ఖండిస్తూ గూడూరు తహసిల్ కార్యాలయ సిబ్బంది మంగళవారం నిరసన వ్యక్తం చేసారు. ఈమేరకు తహసిల్దార్ స్వేత, డిటి కోమలతో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి సంఘటనకు పాల్పడిన వారిపై చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు మల్లయ్య, షబానాబాను, సర్వేయర్ రాజు, బెజ్జం భరత్‌కుమార్, రమ, సమ్మయ్య, నారాయణ, మహేష్, చరణ్, వీరస్వామి, నాగరాజు, సాలమ్మ పాల్గొన్నారు.

## జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఆయా శాఖల వారీ సమగ్ర నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఆయా శాఖల వారి ప్రగతి నివేదికను కలెక్టర్ అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఇవో,జగన్మోహన్‌రెడ్డి,ఆర్డీవో రఘువరుణ్,బిడబ్ల్యూ నరేష్,జిల్లా వివిధ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లి ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన కలెక్టర్

**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు.మండల కేంద్రంలోని రాజారాంపల్లి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తూకాలను వరి ధాన్యం నాణ్యతను తేమశాతాన్ని కలెక్టర్ పరిశీలించారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.కాగా ఉపాధ్యాయులు ఒంటిపూట బడులు నిర్వహించడం వల్ల ఈ సంవత్సరం విద్య పరిస్థితులు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని ఉపాధ్యాయులకు ఈ సర్వే నుంచి మినహాయింపు ఇచ్చి రోజంతా విద్యను అందించే విధంగా చూడాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అదికారి ఎం.రఘువరన్,జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్,వెల్గటూర్ మండల పంచాయతీ అధికారి జక్కుల శ్రీనివాస్,ఎండపల్లి తహాశీల్దార్ కడార్ల రవికాంత్,ఎండపల్లి, రాజారాంపల్లి,గ్రామ పంచాయతీల కార్యదర్శులు ప్రభాకర్,శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వర ఆలయానికి లక్షా విరాళం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయానికి దైవ కార్యక్రమాల నిర్వహణకు అదే గ్రామానికి చెందిన పత్తి శంకర్ రెడ్డి నిర్వహణకు అదే గ్రామానికి చెందిన పత్తి శంకర్ రెడ్డి ప్రవాస భారతీయుడు లక్షా రూపాయలను మంగళవారం అతని కుటుంబ సభ్యులు అందజేసినట్లు ఆలయ పోషక సమితి తెలిపారు.

## సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజలు సహకరించాలి

**కొత్తగూడెం నవంబర్ 12 ప్రభాతవార్త :**

జిల్లా నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్. వల్లెపు రంజిత్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో అన్ని గ్రామాల ప్రజలు సర్వేకు వచ్చినటువంటి అధికారులకు సహకరించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్ మరియు జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ వల్లపు రంజిత్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ(సీతక్క) ఆదేశాల మేరకు మంగళవారం ప్రకటనలో కోరారు. రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కుల గణన పై ఖచ్చితమైన హామీ ఇచ్చారని కుల గణన అంటే మనమెంతో మనకంత అనే నినాదం పై రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే ద్వారా చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు.

## విద్యార్థుల కు ఓటు పై అవగాహన సదస్సు

**కొత్తగూడ నవంబర్ 12 ప్రభాతవార్త :**

మహబూబాబాద్ జిల్లా డిఈ ఓ ఆదేశాల మేరకు కొత్తగూడెం మండల కేంద్రంలో ని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ బాయ్స్ నందు మంగళవారం ఓటర్ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులందరూ ఓటర్స్ గానూ, కొందరు పోలీస్ గార్డుగాను, కొందరు ప్రెసిడింగ్ ఆఫీసర్స్, పోలింగ్ ఆఫీసర్స్, పోలింగ్ ఏజెంట్లు, అందరూ ఆ వాళ్ల వాళ్ల బాధ్యతలు నిర్వహించడం జరిగింది స్థానిక ఏటిడిఓ భాస్కర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓట్లపై అవగాహన కలిగి ఉండాలని,రహస్య ఓటింగ్ విధానం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు.